18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 15 జనవరి 2025 | పేజీలు 15

# మాతాశిశు మరణాలు తగ్గించేందుకు చర్యలు

- కూడేరు, పామిడి మండలాల్లో ప్రయోగాత్మక పద్ధతిలో పైలెట్ ప్రాజెక్టు అమలు

- రాష్ట్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్

కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ వినోద్ కుమార్.వితో కలిసి తనిఖీ



**కూడేరు, మేజర్ న్యూస్ :** మాతా, శిశు మరణాలు, రక్తహీనత తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జననీ మిత్ర యాప్ ప్రారంభ కార్యక్రమం కూడేరు పిహెచ్సిలో చేపడుతుండగా, పైలెట్ ప్రాజెక్టు గా ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ప్రారంభించారు. ఈ విషయమై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రోగ్రాం అధికారులు, స్వస్తి ఆర్గనైజేషన్ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ కూడేరు మండలంలో తల్లి బిడ్డలకు సంబంధించి కొన్ని ప్రయోగాలు చేస్తున్నామని, ఎవరెవరికి రక్తహీనత (అనీమియా)ఉంది, రక్తహీనత వల్ల తల్లుల ప్రసూతి మరణాలు జరుగుతున్నాయని, రక్తహీనత వచ్చే ప్రెగ్నెంట్ మహిళకు సరి చేసుకోవడానికి ఏ రకమైన పద్ధతులు పాటించాలి, తదితర అంశాలపై అనేది తెలియజేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో డేటా అనాలసిస్ చేయడం జరిగిందని, దాని ప్రకారం కూడేరు, పామిడి మండలాల్లో ఎక్కువ రక్తహీనత కేసులు ఉన్నాయని, జిల్లాలో కూడేరు, పామిడి మండలంలో ప్రయోగాత్మక పద్ధతిలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కూడేరు, పామిడి పీహెచ్సీల పరిధిలో రక్తహీనత ఎక్కువగా ఉంది కాబట్టి ప్రయోగాత్మకంగా విధానాన్ని చేస్తున్నారన్నారు. సంస్థ సభ్యులు గ్రామాలకు వచ్చి అందరితో మాట్లాడతారని, మహిళలు వారి వారి ఆరోగ్యాన్ని బాగా చూసుకుంటే పని భారం తగ్గుతుందని, స్వయంగా వ్యక్తిగతంగా వారికి వారే టెక్నాలజీని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో అసంక్రమిత వ్యాధులలో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షా విధానాన్ని ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్, జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కోడేరు మండల కేంద్రంలోని రామగౌని అనూష, ఆర్.సంధ్య లకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షా విధానాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఎంహెచ్ఓ డా.ఈబి దేవి, ప్రోగ్రాం అధికారులు డా.యుగంధర్, డా అనుపమ జేమ్స్, డా నారాయణస్వామి, డా.రవి శంకర్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, మెడికల్ అధికారులు డా లక్ష్మీనారాయణ, డా సౌమ్య రెడ్డి, తహసిల్దార్ మహబూబ్ బాషా, సర్పంచ్ లలితమ్మ, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, స్వస్తి ఆర్గనైజేషన్ సభ్యులు ఉమా శంకర్, నైమిష, ఆదిత్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ ఆసుపత్రికి ఏమైంది?

- ఓవైపు నిర్లక్ష్యం మరోవైపు అలసత్వం - పట్టు కోల్పోయిన ఉన్నతాధికారులు

- చోద్యం చూస్తున్న వైనం - కనీస చర్యలు లేకపోవడంతో దౌర్భాగ్యమైన పరిస్థితి




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏకైక జిల్లా స్థాయి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి. గత కొద్ది రోజులుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోటు చేసుకుంటున్నా అనేక అంశాలకు సం బంధించి ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవ హారం వెనుక దుష్టశక్తుల ప్రమేయంతో పరి స్థితి రోజురోజుకు దౌర్భాగ్యంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రావాలంటేనే పేద ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీలోనూ అదే తంతు కొనసాగుతోంది. వారి నిర్లక్ష్యం అద్వాన్న పరిస్థితులపై రోజురోజుకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఖ్యాతి దిగజారిపోతున్న తమ స్వార్థంతో ఆసుపత్రిని భ్రష్టుపాలు పెట్టిస్తున్నారు. తమ ఇష్టానుసారమైన వ్యవ హారంతో ఆయా విభాగాలలో పూర్తిగా పట్టును కోల్పోయిన ఉన్నతాధికారులు వారిని కనీసం హెచ్చరించలేని దౌర్భాగ్యమైన పరిస్థి తిలో ఉన్నారు. వారిపై చర్యలు తీసుకోవ డంలోనూ తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తుం డడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారిపో యి అద్వాన్నంగా మారింది.

## నిత్యం సమస్యల వలయం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారంపై నేటి దినపత్రిక సూర్య రోజు రజు ప్రత్యేక కథనాలను ప్రచురిస్తున్న కనీస అవగాహన లేని ఉన్నతాధికారులు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారారు. ఆసుపత్రి ప్రాంగణంలో గత కొద్ది రోజులుగా వ్యవహారం మరింత దిగజారి అధ్వాన్నంగా మారిందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి ఉన్నతాధికారుల అలసత్వం వారు ఆయా శాఖలపై కోల్పోయిన తమ పట్టు ద్వారా ఆసుపత్రిని అధోగతి పాలు చేశారని తీవ్రమైన విమర్శలు రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి ప్రాంగణం లో ఎటు చూసినా నిర్లక్ష్యం పెద్ద ఎత్తున కనిపిస్తోంది.

## ఇష్టానుసారంగా విధులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించే సిబ్బంది ఉద్యోగులు తమ

మిగతా 2లో

# తల్లి జన్మనిస్తే.. హెల్మెట్ పునర్జన్మనిస్తుంది..

- హెల్మెట్ ప్రతీ ఒక్కరూ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి

- జిల్లా ఎస్పీ పి.జగదీష్ - అనంతపురంలో భారీ బైకు ర్యాలీ

- ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ మాట్లాడుతూ : గత నెల 15 వ తేదీ నుండీ ఈనెల 15 వరకు జిల్లాలో పోలీసు, ఆర్టీఏ, రెవెన్యూ యంత్రాంగంతో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నాం. ఈ మాసోత్సవాలలో భాగంగా... రోడ్డు సేఫ్టీపై వివిధ రూపాలలో ప్రజల్లో అవగాహన తీసుకొచ్చాం. జిల్లాలో సుమారు 500 కిలో మీటర్ల దాకా జాతీయ రహదారులు ఉన్నాయి. ఇదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 300 మంది దాకా చనిపోయారు. 250 నుండీ 280 మంది దాకా గాయాలపాలయ్యారు. ఇందులో 50 శాతం టూవీలర్ రోడ్డు ప్రమాదాలు ఉన్నాయి. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారే అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురై అర్ధాంతరంగా చనిపోవడం, క్షతగాత్రులుగా మిగలడం జరిగింది. ఈనేపథ్యంలో హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్ధాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు హెల్మెట్ ధరించి ఈ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందన్నారు. దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్




రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని... ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎస్పీ నేతృత్వంలో భారీ బైకు ర్యాలీ

జిల్లా ఎస్పీ పి.జగదీష్ నేతృత్వంలో జిల్లా కేంద్రంలో భారు బైకు ర్యాలు జరిగింది. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు , సిబ్బంది హెల్మెట్లు ధరించి జిల్లా పోలీస్ కార్యాలయం ముఖద్వారం నుండీ అంబేద్కర్ సర్కిల్, సప్తగిరి సర్కిల్ , సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్ మీదుగా తిరిగి అదే రహదారులపై డిపిఓకు చేరుకున్నారు.



08 పేజీలో

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

## ఆస్పత్రులకు “ఆయుష్” ఇవ్వండి...



05 పేజీలో

## ఘనంగా జర్నలిస్ట్ కుల్లాయప్ప జన్మదిన వేడుకలు..

### నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆస్పత్రి, ఆశ్రమం విద్యార్థులకు అన్న సమర్పణ కార్యక్రమం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమం విద్యార్థులకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు అనంతపురం వాస్తవ్యులు వై. తిప్పన్న, అంజినమ్మ దంపతుల కుమారుడు ఎనుముల కుల్లాయప్ప పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమము చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడము ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ ఆసుపత్రి వద్ద పేదలకు, విద్యార్థులకు మొత్తం 150 మందికి అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, కిష్టప్ప, భాస్కర్, రవి కుమార్, లక్ష్మీనారాయణ, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



గార్లదిన్నె మేజర్ న్యూస్ :గార్లదిన్నె మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ ఆవరణంలో జరిగిన రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవు జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్ గారు, రాష్ట్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని విద్యార్థులకు కంటి అద్దాలు అందజేశారు. అలాగే నియోజకవర్గంలోని ఆసుపత్రుల అవసరాలు మరియు ఇతర వైద్య సంబంధిత సౌకర్యాల గురించి మంత్రి సత్యకుమార్ ని నిధులు కోరగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ భావిభారత పౌరుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ఎంత పెద్ద పీట వేస్తుందో చెప్పేందుకు ఈ కార్యక్రమం నిదర్శనం అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా 2020 నాటికి అంధత్వం రేటును 0.3%కి తగ్గిందన్నారు.ఈ మహోన్నత పథకం ద్వారా కంటి సంబంధిత చికిత్సలు మెరుగుపడి, మిలియన్ల మంది ప్రజలు అంధత్వం నుంచి బయటపడ్డారు.నేత్ర దానంతో పాటు అవయవ మార్పిడి ప్రోత్సాహంతో దాతల సంఖ్య పెరిగిందన్నారు.ప్రతీ ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలి.వైసిపి చేతగాని పాలనలో అంబులెన్సులు అందుబాటులో లేక శవాలను బైక్స్ పై తరలించిన ఎన్నో సంఘటనలను చూశాము. కానీ మనందరి మంచి ప్రభుత్వంలో అలాంటి దుర్ఘటనలకు తావు లేకుండా చంద్రబాబు పటిష్ట చర్యలు చేపట్టారు. సమర్థవంతంగా అంబులెన్స్ సేవలు అందేలా చూసుకుంటున్నారని తెలిపారు. వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఎంపిపి వెంకటనారాయణ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, తాసిల్దార్ ఈరమ్మ సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఎంపిటిసి రామ్మోహన్ రెడ్డి, గాండ్లల విశాలాక్షి మండల కన్వీనర్ పాండు , ఇల్లూరు రామాంజనేయులు బాలకృష్ణ , చల్లల నాగరాజ, విద్యార్థుల్ను వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు.

## విద్యార్థులను అభినందించిన డిఇఓ



బుక్కపట్నం మేజర్ న్యూస్ :బుక్కపట్నం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను సత్య సాయి జిల్లా విద్యాధికారి కిష్టప్ప శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా 2024- 25 విద్యా సంవత్సరానికి గాను ఆటల యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన 21 మంది విద్యార్థులను అభినందించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన పదవ తరగతి విద్యార్థి గణేష్ రెడ్డి హాకీలో రాష్ట్రస్థాయి తృతీయ స్థానం సాధించిన పదవ తరగతి విద్యార్థి ప్రశాంత్ రెడ్డి లోకేష్ మరియు రాష్ట్రస్థాయిలో జరిగిన స్విమ్మింగ్ జిమ్నాస్టిక్ వెయిట్ లిఫ్టింగ్ బాల్ బాడ్మింటన్ తదితర ఆటల్లో పాల్గొన్న విద్యార్థులను విద్యాధికారి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జగదీష్ పిడి బి నాగరాజు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఈ ఆసుపత్రికి ఏమైంది?

మొదటి పేజీ తరువాయి

ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారిని హెచ్చరించే అధికారి లేకపోవడంతో వారి ఆడింది ఆట పాడింది పాటగా మారింది. ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వహిం చుకుంటూ చేతులు దులుపుకుంటున్నారని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. తూతూ మంత్రంగా పర్యవేక్షణ నిర్వహిస్తుం డడంతో ఈ వ్యవహారం రోజు రోజుకు దిగజారిపోయింది. ఉద్యోగులు తోపాటుగా వైద్యులు కూడా ఎవరికివారుగా వ్యవహరిస్తున్నారని దీంతో ఆసుపత్రి వ్యవహారం రోజురోజుకు దిగజారిపోయింది. అదేవిధంగా వైద్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కంటే కూడా బయట ఆసుపత్రులలో విధులు ఎక్కువగా నిర్వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. 11:30 గంటలు దాటితే ఆసుపత్రిలో ఒక్కరంటే ఒక్క వైద్యులు కూడా ఉండడం లేదంటూ విమర్శిస్తున్నారు. వారిని కట్టడి చేయాల్సిన అధికారులు వాటి గురించి పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

### డమ్మీ ఆర్ఎం ఓ

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ గ విధులు నిర్వహించాల్సిన వారు ఆసుపత్రిలో లేకుండా బయట నుంచి వచ్చి వెళుతున్నారు. ఉదయం 10 గంటలకు రావడం 12 గంటలకు వెళ్లిపోవడం. దీనికోసం రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ గా నియమించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని



పరీక్షించిన నేపథ్యంలో ఉదయం తొమ్మిది నుంచి నాలుగు గంటల వరకు తప్పనిసరిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాలు కేవలం మాటలు గానే మారిపోయాయి. ఆసుపత్రి పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసి ఎవరికి వారు ఎటుపడితే అటు వెళ్లిపోతూ ఆసుపత్రిని గాలికి వదిలేసారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనితోపాటుగా బయటి వ్యక్తులు ఇందులో జోక్యం చేసుకొని వివిధ అంశాలలో వారే కీలకంగా వ్యవహరిస్తూ వారు ఆసుపత్రిని తమ చెప్పు చేతల్లో పెట్టుకుని నడిపిస్తున్నామని బయట పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. ఆసుపత్రి ఉన్నతాధికారి కేవలం నామమాత్రంగా వ్యవహరిస్తున్నారని దీంతో ఈ వ్యవహారం మరింత దిగజారి పోయింది.

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

తలుపుల, మేజర్ న్యూస్: గత డిసెంబర్ మాసంలో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా చిన్న చిన్న కంటి జబ్బులకు అక్కడే పరీక్ష చేసి మందులు ఇవ్వడం జరిగింది. మండల వ్యాప్తంగా 53 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం అని నిర్ధారించి, ప్రభుత్వానికి నివేదిక తో తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం అర్హులైన విద్యార్థులకు అద్దాలు రావడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అద్దా ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర అద్దాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తలుపుల ప్రభుత్వ పాఠశాల నందు 22 మంది విద్యార్థులకు, కేజీబీవీ స్కూల్ నందు 14 మంది విద్యార్థినీలకు డాక్టర్ అఫ్తాఫ్, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ జయరాములు చేతుల మీదుగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్



అల్తాఫ్, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ జయరాములు, సూపర్వైజర్ రామమోహన్,శంకరమ్మ హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, ఏఎన్ఎం పుష్ప, కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపాల్ మోహనమ్మ తలుపుల హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శంకరన్న సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వైసిపి పాలనంతా గుంతల రోడ్లే!!

**- కూటమి వచ్చాక రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్లు నిర్మిస్తున్నాం - సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- రుద్రంపేట పంచాయతీలో 29.50 లక్షలతో నూతన రోడ్డు నిర్మాణం**

**- 4 పంచాయతీల్లో 10 కోట్లతో సిసి రోడ్లు నిర్మిస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి : ఐదేళ్ల వైసీపీ పాలనంతా గుంతలు పడ్డ రోడ్లే కనిపించాయని వీటితో ప్రజలు నరకం చూశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. రుద్రంపేట పంచాయతీలో 29.50 లక్షలతో నిర్మించిన నూతన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోడ్డు ప్రారంభించిన తర్వాత స్థానికుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రజల పడ్డ ఇబ్బందులు గమనించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్ల నిర్మాణాలకు తొలి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులతో పాటు నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఒక అనంతపురం జిల్లాలోని 120 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని 4 పంచాయతీల్లో 10 కోట్లతో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. రుద్రంపేట నుంచి తగరకుంటకు వెళ్లే రహదారి గత ఐదేళ్లుగా పెండింగ్లో ఉందని దానిని కూడా పూర్తి చేసామన్నారు. త్వరలోనే దానిని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే 80 ఫీట్ రోడ్డు అయ్యప్ప స్వామి ఆలయం వరకు మూడు కోట్ల రూపాయలతో నూతనంగా రోడ్డు నిర్మించినట్లు చెప్పారు. వీటిని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం నియోజక ంంంరవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, రుద్రంపేట టీడీపి నాయకులు భక్తవత్సలం నాయుడు, రుద్రంపేట పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు ఎస్ఎమ్ భాష, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, టీడీపి నాయకులు వేలూరు మారుతీ నాయుడు, బోయపాటి బాలప్ప, నాగభూషణం, ఉప్పర ఆది, బోయ ముత్యాలు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారాం, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాల్ గౌడ్, నెట్టెం బాలకృష్ణ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం

**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని అనగానదొడ్డి గ్రామంలో నిప్పంటుకోని పశు గ్రాసం కాలిపోయి నష్టపోయిన రైతులకు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ శుక్రవారం అర్థిక సహాయం అందజేశారు. గత రెండు రోజుల క్రితం గ్రామంలో నిప్పంటుకోని పశు గ్రాసం పూర్తిగా కాలిపోయి నష్టపోయిన



రైతులకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన సోదరుడు గుమ్మనూరు నారాయణ కృష్ణయ్య రూ. 10వేలు, రంగడు కు రూ. 10వేలు రామాంజినేయులు కు రూ. 10వేలు అదేవిధంగా పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా రూ. 10వేలు రైతులకు అందజేశారు. అంతేకాకుండా ఎన్డీయే కూటమి ప్రభుత్వం తో సహాయం చేసేందుకు గుమ్మనూరు కుటుంబ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రైతులకు బరోసా ఇచ్చారు. టిడిపి నాయకులు తిమ్మప్ప, బీజేపీ నాయకుడు బొయగడ్డ ఓలయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**-హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ**

**ఉరవకొండ , మేజర్ న్యూస్ :** ఆడ, మగ ఇద్దరూ సమానమన్న భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, అలాకాకుండా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని ఆడ శిశువు అని తెలిసి బృణహత్యలకు పాల్పడితే చట్టరీత్యా నేరమని హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ



హెచ్చరించారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం లింగ వివక్ష నిర్మూలన, గర్భస్థ లింగ నిరోధక చట్టం, బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలపై హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ రాకెట్ల గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు నిర్దేశిత వివాహ వయస్సు రాకముందే బాల వివాహాలు చేస్తున్నారని, అలాంటి చర్యలు చెట్టరీత్యా నేరమని సూచించారు. బాల్యవివాహాలతో చదువులకు దూరమై, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ ముకుంద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటార్ బ్రేకర్ సరి చేసిన ఎలక్ట్రిషియన్లు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ రామిరెడ్డి మంచినీటి పథకం పంప్ హౌస్ నందు మోటార్ బ్రేకర్ కాలిపోవడంతో నాలుగు రోజులుగా త్రాగనీరు సరఫరా లేకుండా పోయింది రెండు రోజుల నుంచి ఎలక్ట్రికల్ సిబ్బంది పంప్ హౌస్ లోని మోటార్ బ్రేకర్ ను మరియు పంప్ హౌస్ సబ్ స్టేషన్ లో కొన్ని వైర్లు షార్ట్ సర్క్యూట్అవడంతో ఎలక్ట్రికల్ ఇంజనీర్ సాయినాథ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ సిబ్బంది సబ్ స్టేషన్ లో మరియు



పంప్ హౌస్ లో మోటార్ బ్రేకర్ ను కొత్తది అమర్చి మిగిలిన పనులు రాత్రికి పూర్తవుతాయని శనివారం నుంచి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎలక్ట్రికల్ ఇంజనీర్ సాయినాథ్ తెలిపారు.

## మొదలైన బూదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో వెలసిన బూదిగుమ్మ శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవము శ్రీ క్రోది నామ సంవత్సరం మాఘ బహుళ విదియ 14వ తేదీ శుక్రవారం ఉదయం శ్రీవారికి వేకు జామున శుద్దోదక స్నానం, పంచామృ తాభిషేకా





లు, అలంకారణముల అష్టోత్తరకుంకమర్చనలు, హనుమాన్ చాలీస పారాయణం, నివేదన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు ఉదయం 9 గంటలకు కార్యనిర్వాహణాధికారి, ఆలయ కమిటీ చైర్మన్లు, గ్రామ ప్రజలు, భక్తులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అర్చకులు శ్రీ సీతారముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు సాయంత్రం శ్రీ స్వామివారికి ప్రదోష కాలపూజ, కుంకుమార్చన, పుష్పార్చనలు నిర్వహించి, రాత్రికి నివేదన తీర్థప్రసాద్వినియోగం నిర్వహించారు. స్వామివారి పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. తిరునాళ్లకు వచ్చు భక్తులపెన్నా నది యందు నీటి నిల్వ ఎక్కువగా ఉన్నది, కావున స్నానం చేయు భక్తులు జాగ్రత్తగా ఉండవలెనని, ఆలయ కమిటీ సభ్యులు, ఎస్పై శివ కోరడమైనది.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు ఆదర్శనీయమని, ఆయన స్ఫూర్తితో మనమందరం ప్రజలకు సేవలు అందించాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలను ఎంపీడీవో రవి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మండల పరిషత్ ఉద్యోగులతో కలిసి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నతమైన విలువలు కలిగిన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శనీయులన్నారు. రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా సంజీవయ్య చేసిన సేవలు అపారమైనవని గుర్తు చేశారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన సంజీవయ్య తన అసమాన ప్రతిభతో ముఖ్య మంత్రి, కేంద్రమంత్రి స్థాయికి ఎదిగి నిరాడంబర జీవితానికి మారుపేరుగా నిలిచారని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు



దేశంలో కార్మిక శాఖ, విద్యాశాఖలో పలు సంస్కరణలు తీసుకొచ్చి అన్ని వర్గాలకు మేలు కలిగించారని కీర్తించారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, భూమిలేని నిరుపేదలకు 6 లక్షల ఎకరాల బంజరు భూములు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి శంకర్, వజ్రకరు మండల విస్తరణ అధికారి దామోదర్ రెడ్డి, దిగువ శ్రేణి సహాయకులు జావేద్, ఉపాధి ఏపీవో విమల, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, సిబ్బంది జాషువా, సుభాష్, కాంట్రాక్టర్ ముష్టార్ భాష తదితరులు పాల్గొన్నారు.

## రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణమండపం.. నూతన కార్యవర్గం ఏర్పాటు

**ఉరవకొండ, మేజర్ న్యూస్:** శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపం అన్ని విధాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని దేవాంగ కళ్యాణమండపం నూతన పాలకవర్గం అధ్యక్షులు కటికం మల్లేష్, ఉపాధ్యక్షులు రెడ్డి నాగరాజు, ప్రధాన కార్యదర్శి దోనపర్తి ప్రతాప్, సహాయ కార్యదర్శి నిమ్మల ప్రసాద్ తెలిపారు. స్థానిక శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపంలో శుక్రవారం దేవాంగ కుల పెద్దల సమక్షంలో కళ్యాణ మండపం నూతన కార్యవర్గ



ఎన్నిక నిర్వహించారు. కార్యవర్గం గౌరవ అధ్యక్షులు మిడతల విశ్వనాథ్, కొమ్మసాని బాలచంద్ర, నున్నాబాలాజీ నూతన కార్యవర్గం వివరాలను వెల్లడించారు. రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణమండపం నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కటిక మల్లేష్, ఉపాధ్యక్షులుగా రెడ్డి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా దోనపర్తి ప్రతాప్, సహాయ కార్యదర్శిగా నిమ్మల ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా ఉట్టి నాగరాజు, కొత్త మురళి కృష్ణ, ఉట్టి ధనుంజయ, కోశాధికారిగా కొత్త దామోదర్, ఉప కోశాధికారిగా సాదు శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా చంగల సంజీవ, చంగల మోహన్, పోసా రమేష్, ముక్తం రాము, జొన్న శేఖర్, రంగం సుధాకర్, ముక్తాపురం శివకుమార్ ఎన్నుకున్నట్లు చెప్పారు. గౌరవ సలహాదారులుగా రెడ్డి ఏకాంబరం, ఆర్ సి ప్రసాద్, చంగల రామాంజనేయులు, నున్నా బాలాజీ, కొత్త జయ నరసింహ ప్రసాద్ ఎన్నికైనట్లు తెలిపారు. దేవాంగ కుల పెద్దల సమక్షంలో శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి కళ్యాణమండపం వేదికగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన పాలకవర్గం సభ్యులు నూతన బాధ్యతలు స్వీకరించారు.

## గడ్డివామికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని దుండగులు



రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలం 75 వీరాపురం గ్రామంలో పశు గ్రాసానికి గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఆ సమయంలో గ్రామ ప్రజలు ఫైర్ ఇంజన్ కు డైల్ చేయగా ఫైర్ ఇంజన్ ఎంత ప్రయత్నించినా ఫలితం శూన్యం. గడ్డి వామి పూర్తిగా కాలి బూడిదయింది. దాదాపు రెండు లక్షల విలువగల నష్టం జరిగిందని రైతు ఆంజనేయులు తెలిపారు. ఐదు పశువులు, 30 మేకలు వాటిని మేపడానికి ఎలా అని రైతు దిగులు చెందుతు కన్నీరు మున్నీరయ్యారు. ఘటన స్థలాన్ని రెవిన్యూ డిపార్ట్మెంట్ ఆర్ఐ రామాంజనేయులు, విఆర్ఓ మంతెష్ పరిశీలించారు. నష్టపరిహారం అందించేలాగా అధికారులతో మాట్లాడి చేస్తామని హామీ ఇచ్చారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి గోపురం కలశ ప్రతిష్ట

**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్లు పట్టణంలోని శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఆలయ గోపుర కలశ ప్రతిష్ట శుక్రవారం వేద పండితులుతో మంత్రోచ్చారణ



పూజలు చేసి కలిసి ప్రతిష్ట గావించారు. ప్రతిష్ట వేడుకలు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి ఉదయము నుండి అభిషేకములు పూజలు హెూమములు ప్రత్యేక మంగళహారతులు ఆలయ అర్చకులు విజ్జి స్వామి వేణు స్వామి నిర్వహించారు. 12 గంటల సమయంలో తీర్థ ప్రసాదము వినియోగం నిర్వహించారు. ఉదయం నుండి దేవాలయంలో భక్తుల స్వామి వారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చాపిరి వెంకటేశులు, అయోధ్య రామిరెడ్డి, డి పాండురంగ శెట్టి, డి నరసింహులు, గొర్ల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## ఓబులాపురం మహాలక్ష్మి అమ్మ వారికి ప్రత్యేక పూజలు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనే ఓబులాపురం సమీపంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు కు ఉదయం నుంచి కుంకుమార్చన, గంగ పూజ, గోపూజ, ప్రత్యేక హెూమాలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కు లు తీర్చుకున్నారు.



## ఆదర్శప్రాయులు దామోదరం సంజీవయ్య

### - జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్



పుట్టపర్తి మేజర్ న్యూస్:అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా శుక్రవారం పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య 104 జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, డిఎస్పి శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి శివ రంగ ప్రసాద్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మొదటి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కార్మికశాఖ, విద్యాశాఖలో పలు సంస్కరణలు చేసి, రూపొందించిన చట్టాలు వివిధ వర్గాలకు ఎనలేని మేలు చేశాయన్నారు. బోనస్ చట్టాన్ని ప్రవేశపెట్టడంతో, బోనస్ సంజీవయ్యగా పేరు పొందారని చెప్పారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన సంజీవయ్య తన అసమాన ప్రతిభతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని చెప్పారు. అయినప్పటికీ నీతికి, నిజాయితీకి, నిరాడంబర జీవితానికి మారుపేరుగా మారి ఆదర్శప్రాయులుగా నిలిచారని పేర్కొన్నారు.

## ద్విచక్రవాహనంపై కుంభమేళాకు యువకులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రాయదుర్గం పట్టణానికి చెందిన భాస్కర్, గణ అనే ఇద్దరు యువకులు కలిసి ద్విచక్రవాహనంలో మంగళవారం బయలుదేరి ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ కు గురువారం సాయంత్రం చేరుకున్నారు. అక్కడి త్రివేణి సంగమంలో నది స్నానం ఆచరించినట్లు యువకులు ఫోన్ ద్వారా శుక్రవారం స్నేహితులకు సమాచారం ఇచ్చి, ఫోటోలు షేర్ చేశారు.144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే కుంభమేళా కాబట్టి ద్విచక్రవాహనంలో బయలుదేరడానికి నిశ్చయించుకుని, ఇంత దూరం వచ్చి నదిలో స్నానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం కాశీ, అయోధ్య తదితర పుణ్యక్షేత్రాలు చూసుకుని, రాయదుర్గానికి తిరుగు ప్రయాణం అవుతున్నట్లు వారు తెలిపారు.

## క్లాప్, షెడ్ మిత్రులకు శిక్షణ..

### - గార్లదిన్నెలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా పంచాయితీ అధికారి నాగరాజ నాయుడు గార్లదిన్నె గ్రామ పంచాయతీ లో పర్యటించి చెత్త సేకరణ, వివిధ రకాల చెత్త విభజన గురించి క్లాప్ మిత్ర లకి, షెడ్ మిత్రులు రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు. అలాగే గ్రామం లోని బీసీ కాలనీ లో ప్రజలకి చెత్త వేరు చేయు విధానం గురించి అవగాహన కల్పించారు. వివిధ రకాల చెత్తను ఇంటి దగ్గర ఎలా విభజించాలని, వేరు చేసిన చెత్తను క్లాప్ మిత్రులు ట్రై సైకిల్ లో విడివిడిగా సేకరించేలా అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమం లో డి ఎల్ పి ఓ, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్, ఆర్పిఎస్, ఈవోఆర్ డి పంచాయితీ కార్యదర్శి,వార్డు మెంబర్లు,మహిళా సంఘాల సభ్యులు, గ్రామం లోని కాలనీ ప్రజలు పాల్గొన్నారు.







## ప్రశాంతి నిలయంలో అతిరుద్ర మహాయజ్ఞం ప్రారంభం

పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శుక్రవారం ఉదయం అతి రుద్ర మహా యజ్ఞం ప్రారంభమైంది. ఉదయం 8 గంటలకు ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో వేద పండితులు శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని అతిరుద్ర మహా యజ్ఞాన్ని ప్రారంభించారు. సాయి కుల్వంత్ సభ మందిరంలో రుత్వికులు11 యజ్ఞ కుండాలను ఏర్పాటు చేశారు. గణపతి హోమం తో అతిరుద్ర మహా యజ్ఞం వైభవంగా ప్రారంభమైంది. శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ సత్య సాయి ట్రస్టు ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ దంపతులు మహా యజ్ఞాన్ని ప్రారంభించారు. నేటి నుంచి ఈనెల 25వ తేదీ వరకు ప్రశాంతి నిలయంలో అతి రుద్ర మహా యజ్ఞం జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వేద పండితులు యజ్ఞం నిర్వహించడానికి ఇక్కడికి విచ్చేశారు. అతిరుద్ర మహా యజ్ఞాన్ని పురస్కరించుకొని ప్రశాంతి నిలయం తోపాటు సమీప ప్రాంతాలను సర్వాంగ సుందరంగా అలంకరించి, విద్యుత్తు దీపకాంతులు ఏర్పాటు చేశారు. అతిరుద్ర మహా యజ్ఞం ప్రారంభం సందర్భంగా రత్నాకర్ దంపతులు గోవుకు పూజలు నిర్వహించి హోమాన్ని ప్రారంభించారు. అతిరుద్ర మహా యజ్ఞం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా శాంతియుత పూజలు నిర్వహించారు. ప్రశాంతి నిలయంలోని వినాయకుడి సమీపంలో ప్రత్యేకంగా తయారుచేసిన శివుని విగ్రహానికి సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతిరుద్ర మహా యజ్ఞం తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో పుట్టపర్తికి విచ్చేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### - అవగాహన కల్పించిన అర్బన్ సీఐ జయానాయక్

రాయదుర్గం, మేజర్ న్యూస్ : అధునాతనమైన సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కూడా నైపుణ్యం పెంచుకుని మోసాలకు పాల్పడుతున్నారని, కావున ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. మండలంలోని ఆవులదట్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయభారతి అధ్యక్షతన "సైబర్ సురక్ష "(మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడి నిరక్షరాస్యుల నుండి ఉన్నత చదువులు చదివిన వారి వరకు మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు డేటా దొంగలించడం, ఈ మెయిల్, ఫోన్ కాల్స్, ఫేక్ సైట్లు సృష్టించి తద్వారా ఆకర్షించడం, భయపెట్టే సందేశాలు పంపడం చేస్తుంటారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు పంపిన లింక్ లు టచ్ చేస్తే మీ బ్యాంక్ ఖాతాలు ఖాళీ అవుతాయన్నారు. ఈ మధ్య కాలంలో తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు కూడా మొబైల్ ఫోన్లను ఎక్కువగా వాడుతుంటారని, మొబైల్ కు వచ్చే మెసేజ్ లు, లింక్ లు ఓపెన్ చేసినా కూడా ప్రమాదమే అని తెలిపారు. ఫోన్ నెంబర్లు బ్యాంక్ ఖాతాలకు లింక్ అయి ఉంటాయి కాబట్టి, మీ ఖాతాల్లో నగదును సైబర్ నేరగాళ్లు కాజేస్తారని తెలిపారు. విద్యార్థులు కూడా మీ తల్లిదండ్రులతో పాటు ఇరుగు పొరుగు వారిని సైబర్ నేరాలపై అప్రమత్తం చేయాలని కోరారు.



### రోడ్లపై ధాన్యం ఆరబోసే ప్రమాదాలకు కారకులు కావొద్దు

రోడ్లపై ధాన్యం ఆరబోయడం, నూర్పిడి చేయడం ద్వారా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటారని, రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతాయి కావున రోడ్డు పై ధాన్యం ఆరబోసే ప్రమాదాలకు కారకులు కావొద్దని అర్బన్ సీఐ జయానాయక్ రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని ఆవులదట్ల గ్రామంలో శుక్రవారం రోడ్లపై ధాన్యం ఆరబోసి, రోడ్డులో రాళ్లు పెట్టడం చూసిన ఆయన రైతులకు అవగాహన కల్పించారు. గతంలో ధాన్యం, వట్టి మిర్చి ఆరబోయడం వలన పలు ప్రమాదాలు జరిగి, ప్రాణాలు పోయిన సంఘటనా వివరాలను ఆయన వివరించారు. కావున ప్రమాదాలు జరుగకుండా రైతులు సహకరించాలని కోరారు.

# ఆసుపత్రిలో కీచక పర్వంపై విచారణ

### - విస్తు గొలిపే అంశాలు బయట పడిన వైనం

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీచక పర్వం పై శుక్రవారం విచారణ చేపట్టారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ముగ్గురు ప్రత్యేక అధికారుల బృందం సంబంధిత ఎంఎన్ఓ, సదరు ట్రైన్ విద్యార్థిని తో పాటుగా ఈ అంశంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన మరో విద్యార్థిని వారు పూర్తిస్థాయిలో విచారించారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దుప్పటి పంచాయతీ పై తీవ్ర విమర్శలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మైనర్ విద్యార్థినిపై సిబ్బంది కీచకంగా వ్యవహరించిన వ్యవహారంపై సదరు ఉన్నతాధికారులు దుప్పటి పంచాయతీ చేసే సిబ్బంది వ్యవహారం బయటపడకుండా అత్యంత జాగ్రత్తగా అతనిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి మార్పు చేసి సూపర్ స్పెషాలిటీకి మార్పి చేతులు దులుపుకున్నారు. ఈ




వ్యవహారంలో మైనర్ విద్యార్థినిపై కీచకంగా వ్యవహరించిన అంశాన్ని అత్యంత పకడ్బందీగా చర్యలు చేపట్టకుండా కేవలం తమ స్వార్థం కోసం ఇలాంటి నీచపు వ్యవహారం నడిపినందుకు ఆసుపత్రితో పాటు జిల్లా వ్యాప్తంగా ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. కేవలం సంభాషణలు సభలు సమావేశాలలో హక్కులు చట్టాల గురించి మాట్లాడే ఉన్నతాధికారులు ఒక విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యం పై సదరు సిబ్బందిపై చర్యలు తీసుకోకుండా కేవలం తమ స్వార్థంతో అతనిని




రక్షించే ప్రయత్నం చేసిన వైనం తీవ్ర దుమారం రేపింది. బయటపడినా అనేక అంశాలు సదరు సిబ్బంది ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ ఆపరేషన్ థియేటర్ లో విధులు గత ఆరు నెలల నుంచి గుట్టు చెప్పుడు కాకుండా నిర్వహిస్తున్నాడు. అయితే సదరు విద్యార్థినిపై అతను కీచకంగా వ్యవహరించాడని గత 15 రోజుల క్రితమే వ్యవహారం బయటపడింది. ఈ అంశంపై విద్యార్థిని కన్నీటి పర్యంతం అవుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులకు నివేదించింది. కానీ వారు ఈ అంశాన్ని పట్టించుకోకుండా సదరు ఉద్యోగి విధులకు హాజరు కాలేకపోయాడు. దీంతో అతనిని మరుసటి రోజు పిలిపించి ఎలాంటి అనుమానం రాకుండా అతనిని గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి సూపర్ స్పెషాలిటీకి మార్చేశారు. దీంతో ఈ వ్యవహారం అంతటితో ముగిసిందని దీనిపై ఎలాంటి చర్యలు లేకుండా చేతులు దులుపుకున్నారు. ఈ అంశానికి సంబంధించి విచారణ అధికారులు సంబంధిత వారిపై సమగ్రంగా విచారించారు. వారు చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఉన్నతాధికారులకు నివేదికలు అందించనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం.




# జనసేన నగర అధ్యక్షుడు పొదిలి బాబురావు జన్మదిన వేడుకలు

## నగరంలోని పలు డివిజన్లో నుంచి తరలివచ్చిన జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం జనసేన అధ్యక్షులు పొదిలి బాబురావు జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. శుక్రవారం స్థానిక రామ్ నగర్ లోని ఆయన స్వగృహం వద్ద నిర్వహించిన వేడుకలకు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తరలివచ్చారు. వివిధ డివిజన్లో నుంచి వచ్చిన వారు తమ అభిమానాన్ని చాటుకుంటూ కేక్స్ తీసుకొచ్చి కట్ చేయించి, శాలువాలు కప్పి బొకేలు పూలమాలలు, మొక్కలు అందజేసి బాబురావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నగరంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పొదిలి బాబురావు కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు వచ్చిన వారి కోసం విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా, నగర కమిటీ సభ్యులు, నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వైభవంగా మూలకంఠేశ్వరి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టాపన

## - హాజరైన వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద ప్రసిద్ధి చెందిన శ్రీ మూలకంటే శ్వరి అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప, వైస్సార్సీపీ నాయకులు హాజరయ్యారు. తొలుతగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన ఈరలక్కప్పకు ఆలయ అర్చకులు శాలువా కప్పి, పూలమాల వేసి సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులతో ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అర్చకులు నాయకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా అనుబంధ సంఘం అధ్యక్షుడు రంగేగౌడ్,,.రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ., సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మనిపల్లి మూర్తి,,.పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, మల్లికార్జున , కురుబ శేషాద్రి మహిళ నాయకురాలు అంజలి, టీడీపల్లి రంగనాథ్,శివానంద, గోపి,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఆహ్వాన కరపత్రాలు ఆవిష్కరణ



లేపాక్షి, మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దుర్గాదేవి వీర భద్ర పాపనేశ్వర స్వాములకు మహా శివరాత్రి ఉత్సవాలు ఈనెల 25 నుండి 1వ తేదీ వరకు స్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఉత్స వాల ఆహ్వాన పత్రికలను ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ సి. రమా నందన్ ఆవిష్కరించారు. శుక్రవారం సాయంత్రం ఆహ్వాన పత్రికలను ఆలయం లో ఉంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఏడాది జరగబోయే ఉత్సవాలు అత్యంత ప్రత్యేకతను దక్కించుకుంటుందని ప్రతి ఒక్కరు సహాయ సహకారాలతో ముందుకు నడిపించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈనెల 27న జరిగే రథోత్సవానికి ప్రజాప్రతినిధులు అధికారులు, పెద్దలు, ప్రజ లు మధ్యాహ్నం 12 గంటల లోపు దేవాలయావరణం లోకి వచ్చి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లాలని తెలియజేశారు. ముహూర్తానికి నిర్ణయించిన సమయానికే రథోత్సవాన్ని ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పులమతి గ్రామంలో మామిడి చెట్లకు నిప్పు

లేపాక్షి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పులమతి గ్రామంలో దళిత కుటుంబాలకు చెందిన పది ఎకరాల భూమిలో ఉన్న మామిడి చెట్లు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్ల పూర్తిగా దగ్ధమైనవని రైతులు తెలియ జేశారు. గుర్తు తెలియని వ్యక్తులు



పక్కనున్న పొలాలలో నిప్పు పెట్టడం వల్ల మంటలు మామిడి తోటలకు వ్యాపించి పూతకు వచ్చిన మామిడి తోటలు పూర్తిగా దగ్ధమైన పోయాయని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు.

# ఆస్పత్రులకు "ఆయుష్" ఇవ్వండి...

## - రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వైద్య పారామెడికల్ పోస్టులను భర్తీ చేయాలి..
## - ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయుక్తం...
## - వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ వినతి..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వైద్య పారామెడికల్ పోస్టులను భర్తీ చేసి ఆస్పత్రులలో ఆయుష్ కు ప్రాధాన్యత ఇవ్వండి. 10, 20, 30, 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్ ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బండారు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య, దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం వారు రాంనగర్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయుష్ విభాగంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆయుర్వేద, హోమియోపతి, యునాని, యోగ, నాచురోపతి, వైద్యుల సమస్యలు వాటి పరిష్కారం గురించి వివరించారు. రాష్ట్రంలో ఆయుర్వేద కళాశాల ఒకటే ఉందని రెండు ఏర్పాటు చేయాలని, అలాగే నేచురోపతి, యునాని వైద్య కళాశాలలో ఏర్పాటు చేయాలని, ఆయుష్ వైద్య కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు పెంచి సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. జాతీయ ఆయుష్ మిషన్ నామ్ లోని ముఖ్య భాగాలలో ఆయుష్ సేవలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఏ ఏ ఎం -ఆయుష్), ఆయుష్ విద్యా సంస్థలు ఉన్నాయన్నారు. నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా అమలు చేయాల్సిన వాటిలో కొన్ని కార్యక్రమాలను మంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా సుప్రజ ఆయుష్ మెటర్నల్, నియో-నేటల్ ఇంటర్వెన్షన్ మాతా శిశు సంక్షేమం లో ఆయుష్ వైద్యం అందించాలన్నారు. ఆయుష్ మొబైల్ మెడికల్ యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం కోసము ఆయుష్ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కారుణ్య ఆయుష్ వైద్యం తో దీర్ఘ కాలిక జబ్బులకు పాలియేటివ్ సర్వీసెస్



కొనసాగించాలన్నారు. ఆయుష్ గ్రామ్ ఎంపిక చేసిన గ్రామాలలో లేదా దత్తత తీసుకున్న గ్రామాలలో ఆయుష్ వైద్యము అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా ఆయుష్ వైద్యులను సాధ్యమైనంత త్వరగా నియమించాలని కోరారు. అంతేకాక జాతీయ హెల్త్ మిషన్ ద్వారా అమలవుతున్న ఆర్ బి ఎస్ కె కార్యక్రమంలో గతంలో లాగా మరలా ఆయుష్ వైద్యులను నియమించాలని, ఎన్ ఆర్ హెచ్ లో పని చేస్తున్న ఆయుష్ వైద్యులను రెగ్యులర్ పోస్ట్ లలో నియమించాలని డాక్టర్ బండారు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య, దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు లు విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. ఆయుష్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తమ విన్నపాలను ఎంతో ఆసక్తిగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ . జి. రవికుమార్, డాక్టర్ మాలిక్ తదితర ఆయుష్ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలి

## - జయంతి ఉత్సవంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, దళిత సంఘాల నాయకులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దామోదరం సంజీవయ్య స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలని సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జెసి, జెడ్పీ చైర్మన్, డి ఆర్ ఓ,వివిధ దళిత సంఘాల నాయకులు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు పుష్పాంజలులు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జెసి శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ, అత్యున్నత వ్యక్తిత్వం, ఉన్నత విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య అందరికీ ఆదర్శప్రాయులన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రప్రథమ దళిత ముఖ్యమంత్రిగా జాతికి చేసిన సేవలను కొనియాడారు.నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన సంజీవయ్య తన అసమాన ప్రతిభతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని చెప్పారు. అయినప్పటికీ నీతికి, నిజాయితీకి, నిరాడంబర జీవితానికి మారుపేరుగా మారి ఆదర్శప్రాయులుగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కార్మికశాఖ, విద్యాశాఖలో పలు సంస్కరణలు చేసి, రూపొందించిన చట్టాలు వివిధ వర్గాలకు ఎనలేని మేలు చేశాయన్నారు. వక్తలు ప్రస్తావించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని , ఆయన విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తెలిపారు.జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, నిజాయితీకి నిలువెత్తు రూపమైన దామోదరం సంజీవయ్య జయంతి సభలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఆయన వివిధ హోదాలలో పనిచేసి పలు సంస్కరణలు తీసుకు రావడమే కాకుండా చట్టాలను కూడా రూపొందించి ఆదర్శప్రాయాలుగా నిలిచారన్నారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని జిల్లాలో ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.డిఆర్ఓ ఏ.మాలోలా, కెఆర్ఆర్ సి డిప్యూటీ కలెక్టర్, తిప్పేస్వామి మాట్లాడుతూ, దేశానికి, రాష్ట్రానికి సేవ చేసిన వారు ఎంతోమంది ఉన్నారని, ఎంతోమంది సంఘసంస్కర్తలు ఉన్నారని



అలాంటి వారి సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆశయాల కోసం పాటుపడుతూ వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. నిజాయితీ,చిత్తశుద్ధి, నిబద్ధతతో దళితుల సమస్యలను పరిష్కరించినప్పుడే దామోదరం సంజీవయ్య కు నిజమైన నివాళి ఇచ్చినట్లుగా భావిస్తామని ఆయన పేర్కొన్నారు.రాయలసీమ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హెచ్.అక్కులప్ప, సమతా సైనిక్ దళ్, జిల్లా అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్, కాంగ్రెస్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సాకే శంకర్, సామాజికవేత్త, రచయిత డి కృష్ణమూర్తి, సామాజిక ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి ఆదినారాయణ, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సాకేహరి,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి ముత్యాలప్ప,రాష్ట్ర ఉరుముల కళాకారుల అధ్యక్షులు పూలకుంట రాము,జిల్లామానిటరింగ్ కమిటీ సభ్యులు ఇమాంవలి, జే రామన్న తప్పులు లేకుండా జీవనం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న,పూజారి చెన్నకేశవులు, ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. సభలో పాల్గొన్న వక్తలందరూ దామోదరం సంజీవయ్య విగ్రహాన్ని ఇరు రాష్ట్రాల్లోనూ, అనంతపురం జిల్లాలోనూ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి రాధిక, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



ధర్మవరం మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ, నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,'ప్రజల సంక్షేమం అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ముద్రమైన అంశం. ప్రభుత్వానికి, ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్య సేవలు అందించడంలో కేటాయించిన నిధులు సానుకూలంగా వినియోగిస్తున్నాం. కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతగా ఉంది' అని తెలిపారు. అలాగే, వైద్య సహాయం, ఆరోగ్య సేవలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో పాజిటివ్ మార్పులు తీసుకువచ్చాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఎప్పటికప్పుడు సహాయ చర్యలు తీసుకుంటామని అని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ చెక్ లను అందుకున్న ప్రజలు మంత్రి సత్య కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ కార్యక్రమాలను అందరికీ చేరవేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనను అభినందించారు.

# హామీలు నెరవేర్చే ప్రభుత్వమే విజయం సాధిస్తుంది

**- మంత్రి సత్య కుమార్ యాదవ్.**





**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణం మార్కెట్ యాడ్ వద్ద బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు మండల అధ్యక్షుల ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,మరియు బిజెపి నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సత్య కుమార్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఒక్కసారే కాదు రెండు రాష్ట్రాల్లో రెండుసార్లు గెలిచిన చోట్ల అనేకంగా ఉన్నాయి మూడుసార్లు గెలిచిన రాష్ట్రాల్లో గోవా హర్యానా గెలవడం జరిగింది అని అదేవిధంగా నాలుగుసార్లు గెలిచిన రాష్ట్రాలు కూడా ఉన్నాయి అని అలాగే మధ్యప్రదేశ్లో అయితే ఐదుసార్లు వరుసగా గెలవడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ఏ పార్టీ అయినా ప్రజలను ఒక్కసారి మోసం చేయొచ్చు కానీ ఏ ప్రభుత్వానికైనా మళ్లీ మళ్లీ పట్టం కట్టాలంటే ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ ప్రజలకు మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటేనే ఏ పార్టీ అయినా అధికారంలోకి వస్తుందని చెప్పడానికి ఉదాహరణకి భారతీయ జనతా పార్టీ మాత్రమే ఒక్కసారి కాదు రెండుసార్లు కాదు వరుసగా ఏడుసార్లు అనేకచోట్ల గెలిచిందని మంత్రి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది,సత్య సాయి జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్,విష్ణువర్ధన్ రెడ్డి,ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర,రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రాము, బత్తలపల్లి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర, ఉత్తంకుమార్ రెడ్డి, బిజెపి నాయకురాలు లీలావతి,డోల రాజారెడ్డి,కోటి బాబు, అంబటి సతీష్,సాకె ఓబులేష్, జింక రామాంజనేయులు, బోయ పెద్దలింగమయ్య బ్రదర్స్, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్,అంగజల రాజు, బిజెపి మహిళా నాయకురాలు, మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థు లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాసు తెలిపారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు రామమోహన్ రెడ్డి విద్యార్థులకు కంటీ పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ టివి.రమణ, ఏ ఎన్ ఎం లు మల్లీశ్వరి, త్రిపుర, శ్రావణి, ఎంఎల్ హెచ్ పి మంజుల, రత్నమ్మ, చైతన్య, శ్రీజ, నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మాధవీ లతతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు " సోర్స్ - రీసోర్స్" ప్రారంభం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** "స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 3వ వార్డులో నేడు (శనివారం) ఉదయం 10 గంటలకు" సోర్స్ - రీసోర్స్" కార్యక్రమాన్ని మున్సిపల్ చేర్ పర్సన్ పారాళు శిల్ప ప్రారంభిస్తున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ఓప్రకటనలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. బయటపేట మారెమ్మ గుడి దగ్గర నుండి ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి మూడు చెత్తబుట్టల వాడకం గురించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దామోదరం సంజీవయ్యకు
# ఘనంగా నివాళులు

**-ఎంపీడీవో సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమంలో భాగంగా వారికి ఘనంగా ఎంపీడీవో సాయి మనోహర్, సిబ్బంది అందరూ నివాళులర్పించారు. తదుపరి వారి చిత్రపటానికి పూలు వేసి అందరూ నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఒక భారతీయ రాజకీయ నాయకుడిగా మంచి గుర్తింపు పొందుతూ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడం జరిగిందని తెలిపారు. సంజీవయ్య భారత దేశ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అయినారని తెలిపారు. దేశంలోనే ప్రముఖ న్యాయ సంస్థలలో ఒకటైన విశాఖపట్నంలోని దామోదరపు సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వాలయం ఆయన గౌరవార్థం పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 2008 ఫిబ్రవరి 14న తపాలా బిళ్ళను కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సంజీవయ్య ఖాళీ సమయాల్లో తెలుగులో సాహిత్య వ్యాసాలు కవిత్వం రాసేవారని తెలిపారు.

## రైతులు విశిష్ట

## రైతు గుర్తింపు సంఖ్యను పొందండి



**రొద్దం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విశిష్ట రైతు గుర్తింపు సంఖ్యతో పలు ప్రయోజనాలు ఉన్నాయని, కావున రైతు సోదరులందరూ తమ భూములకు సంబంధించి ఈ నెంబర్ ను పొందాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ప్రతి రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుకు అనుసంధానమైన సెల్ ఫోన్ తీసుకొని రైతు సేవా కేంద్రాల వద్దకు వెళితే అక్కడ ఉన్న వ్యవసాయ సిబ్బంది విశిష్ట రైతు గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారన్నారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న భూ యజమానులు సైతం వివరాలు తెలియజేస్తే విశిష్ట రైతు గుర్తింపు సంఖ్య ఇవ్వడం జరుగుతుంది. భవిష్యత్తు లో రైతులకు ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం ఈ నెంబర్ ద్వారానే కొనసాగుతుంది, కావున రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడి పార్థివ దేహానికి నివాళి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని కొండ్రెడ్డిపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి శుక్రవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు మరియు పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషాశ్రీ చరణ్ భర్త శ్రీ చరణ్ రెడ్డి కొండ్రెడ్డిపల్లి గ్రామంకు మండల వైయస్సార్సీపి నాయకులతో పాటు చేరుకుని వారి ఆత్మకు శాంతి చేకూరలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. వెంకటరామి రెడ్డి అన్న పార్టీ కోసం ఎంతో కృషి చేశారు. అయన మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులు

**– మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఆనాడు అనేక సంక్షేమ పథకాలు సంస్కరణలు తెచ్చి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి దామోదరం సంజీవయ్య అని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవా కార్యక్రమాలు దేశంలో ప్రజలకు హక్కులు స్వేచ్ఛ రాజ్యాంగ నిబంధనలపై పూర్తిగా అవగాహన కల్పించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకుని ఆయనను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహాన్ని ఊరేగింపు..



**రామగిరి మేజర్ న్యూస్** మండలంలోని పోలేపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ గ్రామం మొత్తం ఊరేగించారు. ఉత్సవ విగ్రహాన్ని ఊరివీధుల్లో తిప్పుతూ భక్తులు అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## బీసీ బాలుర హాస్టల్ తనిఖీ



అగళి మేజర్ న్యూస్: స్థానిక బీసీ బాలుర హాస్టల్ ను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వంట రూము,స్టాక్ రూము,బాత్రూమ్ లను ఆయన పరిశీలించారు.మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నారా లేదా అని వార్డెన్ సికిందర్ భాషను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థుల హాజరు శాతాన్ని, రికార్డులను పరిశీలించారు. హాస్టల్లోని వంట సరుకులను బియ్యము,కంది బేడలు, కూరగాయలు, వంటనూనె, చిక్కీలు తదితర సరుకుల ను, సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం ప లు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హాస్టల్లో చదివే పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులను నిర్వహించాలని హాస్టల్ వార్డెన్ సికిందర్ భాషకు సూచించారు. హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొనే ఏమైనా సమస్యలు ఉన్నాయ అని వార్డన్ ను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ సికిందర్ భాష మాట్లాడుతూ హాస్టల్ కు తాగునీటి బోరు,హాస్టల్ చుట్టూ కాంపౌండ్ వాల్ మంజూరు చేయాల్సిందిగాఆయన దృష్టికి సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష, హాస్టల్ సిబ్బంది రంగనాథ్, రఘు నాథ్, లక్ష్మీదేవమ్మ, నరసింహులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంతో నష్టపోయిన రైతన్న



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మద్దన్నగారిపల్లెలో శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో నరసింహ యాదవ్ అనే రైతుకు చెందిన సుమారు రెండు లక్షల రూపాయలు విలువ చేస్తే ఆస్తి నష్టం సంభవించింది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆరు గాలం శ్రమించి వ్యవసాయ పొలంలో మామిడి తోట సాగు చేసుకున్నానని శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుమారు 200 మామిడి చెట్లు, డ్రిప్పు పరికరాలు, పీవీసీ పైపులు, ఫెన్సింగ్ వైరు, విద్యుత్ మోటా రుకు సంబంధించిన విద్యుత్ పరికరాలు కాలి బూడిద అయ్యాయన్నారు. పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, రమే ష్ బాబు, రవి, ఐటీడీ పీ రాజు, పలువురు నాయకులు బాధిత రైతును పరామర్శించి, ప్రభుత్వ సాయం అందేలా కృషి చేస్తా మని హామీ ఇచ్చారు.

## వైభవంగా మూలకంతేశ్వరి అమ్మవారి విగ్రహ పున: ప్రతిస్టాపన

**– హాజరైన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి . గోవర్ధన్ రెడ్డి , మండల కన్వీనర్ రామిరెడ్డి,**



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద ప్రసిద్ధి చెందిన శ్రీ మూలకంటేశ్వరి అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ అర్చకులు, వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి స్థానిక వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, వైస్సార్సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి హాజరయ్యారు.తొలుతగా అర్చకులు శాలువా కప్పి వారిని సన్మానించారు. అనంతరం వారు అర్చకులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను అర్చకులు అందచేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శ్రీరాములు , యోగానంద, సచివాలయ కన్వీనర్లు గోపి, నాగభూషణ్ రెడ్డి, అంజలి, నగేష్, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అర్చకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ శిబిరం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల భవిత సెంటర్లో శుక్రవారం ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఫిజియోథెరపిస్టు రూపేష్ నాయక్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఫిజియోథెరపీ క్యాంప్ కు మండల విద్యాశాఖాధికారులు చెన్న కృష్ణ , ఓబులరెడ్డిలు విచ్చేసి మండలం లోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులలో ఫిజియోథెరపీ అవసరం ఉన్న విద్యార్థులు ప్రతి భవిత సెంటర్ కి వచ్చి ఈ సేవలు వినియోగించుకోవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ ఉపాధ్యాయులు సౌజన్య , అన్వేష్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు స్వీకరణ – తహశీల్దార్

పరిగి మేజర్ న్యూస్:భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాల ని తాసిల్దార్ హసీనా సుల్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందని తెలిపారు. వేగంగా ప్రామాణికమైన విధానాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. డివిజన్ పరిధిలో అభ్యంతరము లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలకంగా ముందడుగు వేయడం జరిగిందని తెలిపారు. దీనివల్ల నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఒక మంచి అవకాశం రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ జీవో నెంబర్ 30ను అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2025 పేరిట భూముల క్రమ భద్రీకరణ చేపడతామని తెలిపారు. డిసెంబర్ 31 వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే పంపిణీ చేస్తామని తెలిపారు. తమ పూర్తి వివరాలను నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలతో మీ సేవ ద్వారా అప్లోడ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. 2019 అక్టోబర్ 15 ప్రామాణిక తేదీగా తీసుకొని ఆ తేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామని తెలిపారు. అనంతరం అర్హత కలిగిన లబ్దిదారుల జాబితాను గ్రామ, వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని అభ్యంతరాలు స్వీకరించి తుది జాబితాను ఆర్డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టరుకు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు. అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను ఆ ప్రాంత సబ్–రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపుతారని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## కొత్త షెడ్యూల్ వద్దు..పాత పద్ధతి ముద్దు..



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం తీసుకొచ్చిన అర్థ రోజు కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ అర్థరహితమని, పాత పద్ధతిన పాఠ శాల సముదాయాలు నిర్వహణ కొనసాగించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగంలో తీసుకొస్తున్న సంస్కరణల్లో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారం అర్థ రోజు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలని షెడ్యూల్ విడుదల చేయడం అన్యాయమన్నారు. ఈ నిర్ణయం వలన ఉపాధ్యాయులకు, విధ్యార్థులకు తీవ్ర ఇబ్బందికర మన్నారు. ఉదయం 12 గంటలకు బదులు వదిలివేయడంతో మారుమూల గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు ఆ వేళల్లో సరైన రవాణా సౌకర్యాలు లేక తీవ్ర అస్వస్థలు పడే అవకాశం ఉందని, విద్యార్థుల భద్రతకు భరోసా లేదని తెలి పారు. మధ్యాహ్నం వరకు పాఠశాలలు నిర్వహించి ఉపాధ్యాయులు 20 నుండి 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించి కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కావడం అసమంజస మని, రవాణా సౌకర్యాలు అంతంత మాత్రంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందికరమని తెలిపారు. ఇన్ని అవాంతరాల మధ్య అర్థ రోజు కాంప్లెక్స్ సమావేశాల నిర్వహ ణ ఆశించిన ఫలితాలు ఇవ్వదని తెలి పారు. పాత సంప్రదాయం కొనసాగిస్తూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, సబ్జెక్ట్ టీచర్లకు వేరువేరుగా రెండు రోజులు పాఠశాల సముదాయాలు నిర్వహించడం వలన పూర్తిస్థాయిలో పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ, పిల్లల సామర్థ్యాలపై చర్చ జరుగుతుందని, తద్వారా కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ ముఖ్య ఉద్దేశం నెరవేరుతుందని తెలిపారు. తక్షణం ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ను మార్చి పాత పద్ధతిలో పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు యాదవ్, మురళి, సందీప్, శివయ్య, రహీం, షఫీ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యంపై కేసు నమోదు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని బత్తలపల్లి గ్రామంలో మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న తెలిపారు. బత్తలపల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ భార్య కావ్య అనే మహిళ 9వ తేదీన సాయంకాలం 6:00 లకు ఇంటి వద్ద నుండి వెళ్లిపోయిందని తన భర్త వినోద్ కుమార్ ఫిర్యాదు మేరకు పుట్టపర్తి రూరల్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై లింగన్న తెలిపారు ఆమె ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది నెంబర్లకు తెలియజేయగలరని తెలిపారు సెల్ నెంబర్ 9440 7968 39 తెలపాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెదిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని శ్రీరంగరాజుపల్లి పాపిరెడ్డిపల్లి గోరవనహల్లి ముళ్ళమోతూకపల్లి ఆనందపాలెం చెర్లపల్లి మోద పుట్టగుర్లపల్లి కోనాపురం పెద్దిరెడ్డిపల్లి బిందు నగర్ ఆర్పిజిటి లేఅవుట్ అగ్రిగోల్డ్ ఏరియా సేవ మందిర్ కోడిగేనహల్లి సుబ్బరాయనపల్లి ప్రాంతాల్లో లైన్ తగులుతున్న చెట్లను తొలగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి 1:00 గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగు తుందని మండల ఏఈ సంజీవరాయప్ప ఒక ప్రకటనలో తెలిపారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



పరిగి మేజర్ న్యూస్: పరిగిమండలంలో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని నీటి పారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆయన మోద కొడిగేనహల్లి శాసనకోట యర్రగుంట ఊటుకూరు గ్రామపంచాయితీల్లో పర్యటించారు.తాగునీటి సరాఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలని గ్రామపంచాయతీ కార్యదర్శులు అసిస్టెంట్ ఇంజనీరింగ్ మండల రీసెర్చ్ కోఆర్డినేటర్కు తెలియజేశారు మండలంలో పంచాయతీ బోర్లు చేతిపంపులు పరిశీలించి బోర్లు ఎక్కడైనా రీబోర్ చేయవలసి ఉంటే వెంటనే చేయించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అసిస్టెంట్ ఇంజనీరింగ్ కి ఆదేశించారు మండలంలో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే తమ దృష్టికి కానీ అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఆర్డబ్ల్యూఎస్ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు ఈ కార్యక్రమంలో కోడిగేనహల్లి పంచాయతీ కార్యదర్శి అరుణ సర్పంచ్ సకమ్మ ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రత్యూష ఆర్డబ్ల్యూఎస్ మండల రీసెర్చ్ కోఆర్డినేటర్ మల్లికార్జున పంచాయితీ కార్యదర్శి రమేష్ ఆనంద్ తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌కు వైసిపి సమన్వయకర్త దీపిక వేణు రెడ్డికి ఆహ్వానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు 23వ వార్డు ఇంచార్జ్ షబ్బీర్ ఆధ్వర్యంలో 20వ తేదీ నిర్వహిస్తున్న వైయస్సార్ మెమోరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కి హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపికా వేణు రెడ్డిని టోర్నమెంట్ ఆర్గనైజర్ షాహిద్, తౌసిఫ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ గుడ్డం దాదు, ఇంచార్జ్ ఫారుక్, వైఎస్ఆర్ సీపీ నాయకులు ఇనాయత్, జబ్బీర్, నయాజ్, ఇర్ఫాన్, అడ్డు, లులు, జునేత్, బాబా, అఫ్రిద్ పాల్గొన్నారు.

# శత జయంతి వేడుకలపై 15 రోజులకు ఒకసారి సమీక్ష

**– జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అధికారులు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రాబోయే శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలోసత్య సాయి ట్రస్ట్ ప్రతినిధులు రోమల్, చలం, జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి, విద్యుత్ ఏసి సురేంద్ర లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డిపిఓ, డిఎస్పి, ఆర్డిఓ ఆధ్వర్యంలో పార్కింగ్ స్థల పరిశీలన చేపట్టాలన్నారు, టూరిజం ఆధ్వర్యంలో బాబా పుట్టిన స్థలం, బాబా తల్లి ఉన్న ప్రాంతాలను గుర్తించి సుందరీ కరణ పనులు చేపట్టటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. విమానాశ్రయం ఆర్టిసి బస్టాండు, చిత్రావతి నది సుందరీకరణ పనులు, మొబైల్ టాయిలెట్స్, రవాణా సేవలు, సురక్షితమైన తాగునీరు, తాత్కాలిక బస్ స్టేషన్లు, తాత్కాలిక వసతికి సంబంధించిన నివేదిక సిద్ధం చేయాలన్నారు. వెస్ట్ గేటు, సబ్ స్టేషన్, పెట్రోల్ బంకు నుండి వై జంక్షన్ వరకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాలు జరిగే సమయంలో ప్రజలకు తాగునీటికి అవసరమైన 30 ట్యాంకర్ల కొరకు నివేదికలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ప్రశాంతి గ్రామం, సాయి నగర్, గోకులం వద్ద ఉన్న ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్, డిఎస్పి, ఆధ్వర్యంలో, బుక్కపట్నం, కర్ణాటక నాగేపల్లి, ఫైర్ ఆఫీసు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూములను పార్కింగ్ స్థలాలకు పరిశీలించాలని, శానిటేషన్ కొరకు ఇతరు మున్సిపాలిటీల నుంచి సిబ్బందిని నియమించుటకు జాబితాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటుకు టూరిజం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో చిత్రావతి నది నందు గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలన్నారు .ఆర్అండ్బి, మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, పుట్టపర్తి ఆర్డిఓ పర్యవేక్షణలో కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్, ఆర్డీవో సువర్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో 111 614మంది విద్యార్థులకు ప్రిలిమినరి స్క్రీనింగ్ చేసి, ఆ స్క్రీనింగ్ లో ఎవరికైతే కంటి సమస్యలు ఉంటాయో వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందిజిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం బుక్కపట్నంలోని జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులకు ఉచితంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో డీఈవో కిష్టప్ప, ఫిరోజ్ బేగం, హెచ్ఎం, ఆప్తమాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని అందులో భాగంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించుచున్నామని తెలిపారు. కంటి అద్దాలను ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రిలిమినరి ఎగ్జామినేషన్లో దాదాపు జిల్లాలో 4000 మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వాలని ఆంత్రోపాలజిస్టులు సూచించారని, ఈ కార్యక్రమంతో చదువులో చాలా పెద్ద మార్పు వస్తుందన్నారు. మొహమాటంతో చాలామంది కళ్ళజోళ్ళు వేసుకునేందుకు ఆలోచన చేస్తారని, అలాంటి ఆలోచన చేయరాదని, ఇది మన ఆరోగ్యానికి, భవిష్యత్తుకు సంబంధించిన విషయమని, డాక్టర్ లు చెప్పిన విధంగా మొహమాటం లేకుండా కళ్ళజోళ్ళు ధరించాలని, ఏదైనా సమస్య వస్తే ఆ సమస్యను సరి చేసుకునే మార్గాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని మనం ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు కళ్లజోళ్ళు తప్పనిసరిగా ఉపయోగించుకునేలా చూడాలని, వాటి వాడకం గురించి తెలియజేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడున్న చెట్లు వాటిని నామకరణంతో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని హెచ్ఎం ఆదేశించారు. అనంతరం నూ న్యూట్రిన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఏకశిల శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని మేళాపురం దండు రోడ్డులో ఉన్నటువంటి 27 అడుగుల ఏకశిల శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం ప్రథమ వార్షికోత్సవ పూజ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు స్థానిక వార్డు కౌన్సిలర్ శివ కౌన్సిలర్ మహేష్ గౌడ్, నాగరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు కవితా రెడ్డి, శ్రీరాములు, నవీన్, కిష్టప్ప మరియు ఆలయ కమిటీ సభ్యులు నారాయణస్వామి, గంగప్ప, రామాంజనేయరెడ్డి, సురేష్, రవి, మూర్తి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# సేవాఘడ్ పురోభివృద్ధికి సహకారం అందిస్తా – మహారాష్ట్ర మంత్రి



**గుత్తి, మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ పవిత్ర జన్మస్థలం సేవాఘడ్ పురోభివృద్ధి కి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని మహారాష్ట్ర క్యాబినెట్ మంత్రి సంజీవ్ బావ రాథోడ్ అన్నారు. సెవాలాల్ 286 జయంత్యుత్సవాల్లో బాగంగా మహారాష్ట్ర నుండి గుత్తి మండలం సేవాఘడ్ కు శుక్రవారం ప్రత్యేక హెలికాప్టర్ విచ్చేసిన మంత్రి సంజీవ్ బావ రాథోడ్ ను ట్రస్టు అద్యక్షుడు జగన్నాథ్ రావు, కోశాధికారి రవీంద్ర నాయక్, ఉపాధ్యాక్షులు కేశవనాయక్, జనరల్ సెక్రటరీ అశ్వర్థ నాయక్, రూపనాయక్ ఆధికారులు అయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారం పొంది బంజారా యూనివర్సిటీ నిర్మాణం సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు మ్యూజియం ఏర్పాటుకు ప్రతిపాదన ఏర్పాటు చేసి కార్యసాధనకు కృషి చేస్తానని మహారాష్ట్ర క్యాబినెట్ మంత్రి సంజీవ్ భావ రాథోడ్ పేర్కొన్నారు. అనంతరం సేవాలాల్ మహరాజ్ మాత జగదాంబ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ట్రస్టు ప్రతినిధులు సాంస్కృతిక విభాగం కన్వీనర్ ఎస్.కె రామచంద్రనాయక్, ఉత్సవ ప్రచార కమిటీ కన్వీనర్ ఎస్ కె సుబ్రహ్మణ్యం నాయక్, బి జి ఎస్ జాతీయ అధ్యక్షులు మహేష్, బంజారా రిటైర్డ్ ఎస్పీ రవీంద్ర నాయక్, ఆస్వర్త నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరం యువతకు దామోదరం సంజీవయ్య జీవితం ఆదర్శం

**– నగర మేయర్ మహమ్మద్ వసీం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నేటి తరం యువతకు ఆదర్శంగా దామోదరం సంజీవయ్య జీవితం నిలుస్తుందని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. మాజీ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి,కమిషనర్ బాలస్వామి లతో కలసి దామోదర్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ సామాన్య కుటుంభంలో జన్మించిన తన స్వశక్తి తో ఉన్నత స్థాయికి చేరారన్నారు. ఉన్నత చదువులు చదివి రాజకీయాలలోకి వచ్చి 38 ఏళ్లకే ముఖ్యమంత్రి అయిన ఏకైక నాయకులు దామోదర సంజీవయ్య అని కొనియాడారు నేడు ఎందరికో ఆసరాగా నిలుస్తున్న వృద్ధాప్య పింఛన్ పథకం రూపకర్త దామోదరం సంజీవయ్య అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,అభూ సాలెహా, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, ఎస్ఈ భాస్కర్ రావు తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ ను కలిసిన ఆలూరు .. జన్మదిన సందర్భంగా జగన్ ఆశీస్సులు తీసుకున్న సాంబ



గార్లదిన్నె మేజర మ్యూస్ : శుక్రవారం బెంగళూరు ఎయిర్ పోర్ట్ నందు ఆలూరు సాంబశివరెడ్డి జన్మదిన సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులు పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను ఆలూరు సాంబశివరెడ్డి అన్నారు.. ఈ ప్రత్యేక క్షణం నాకు కొత్త ఉత్సాహాన్ని, శక్తిని ఇచ్చింది. ఆయన ఆశీర్వాదంతో ప్రజాసేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతాను అని ఆయన తెలిపారు.

# దేశవ్యాప్తంగా కులగణన సర్వే చేపట్టాలి

**-శాసనసభ సమావేశాల నందు నిరసన కార్యక్రమాలు తెలియజేస్తాం**
**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మరియు ఎక్స్ ఎమ్మెల్యే కామ్రేడ్ కే రామకృష్ణ**




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా జనగణ కాకుండా కులగనన సర్వే చేపట్టాలని కేంద్రంలో ప్రతిపక్ష పార్టీల మరియు వామపక్ష పార్టీలు కోరుతున్నాయని, ఈ అంశం పైన బిజెపి ప్రభుత్వం సర్వే చేయడంలో ముందుకు రావడం లేదని, కేంద్ర ఫలాలను ప్రతి కులానికి అందేటట్లుగా చూడాలని కేంద్ర ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మరియు ఎక్స్ ఎమ్మెల్యే కామ్రేడ్ కే రామకృష్ణ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ మధ్య కులగణన జరిపించింది, ఈ అంశంపైనే ఆంధ్రప్రదేశ్లో 26 జిల్లాలు లో కుల గణన కార్యక్రమాన్ని రౌండ్ టేబుల్, మొదలగు విధానాలలో సిపిఐ ఆధ్వర్యంలో ముందుకు తీసుకొని పోతున్నాము. ఆంధ్రప్రదేశ్లో కూడా సీఎం చంద్రబాబు నాయుడు తగు గడువులో ముగించాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. అగ్రిగోల్డ్ సమస్యను 11 సంవత్సరాలు అవుతున్న పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి లక్షలాదిమంది అగ్రిగోల్డ్ బాధితులు 900 కోట్ల నిధులు విడుదల చేయడంలో గత ప్రభుత్వము ఈ నిధులను అర్ధాంతరంగా ఆపారు. ఈ ప్రభుత్వమైనా ఆరు నెలల లోపల అగ్రిగోల్డ్ ఆస్తులని అమ్మితే ప్రభుత్వానికి వేలకోట్ల ఆదాయం వస్తుంది. దానిపైన దృష్టి పెట్టి విధంగా రేపు జరగబోయే శాసనసభ సమావేశాలలో నందు అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నారు. వాళ్లు చేస్తున్న నిరసన కార్యక్రమాలకి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌసు, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పి సి కుల్లాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దేవేంద్ర, హమాలి యూనియన్ నాయకులు చెరువు నాగన్న, తదితరులు పాల్గొన్నారు

# పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న బూదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో శుక్రవారంప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి వేకువజామున పంచామృతాభిషేకము, అష్టోత్తర శతనామావళి కుంకుమార్చన విష్ణు సహస్రనామ పారాయణము నిర్వహించారు. బూదిగుమ్మ గ్రామ సమీపంలో మూడు నదులు నీరు మనకు రావడం మన అదృష్టం పెన్నా నది, తుంగభద్ర, కృష్ణానది ఈ మూడు నదులు కలిసి త్రివేణి సంగం అవుతుంది అందుకే ఈ పెన్నా నదిలో స్నానమాచరిస్తే సముద్ర స్నానం మాఘ స్నానం అని పురాతన కాలము నుండి నానుడి తర్వాత 13వ శతాబ్దంలో వెలసిన మూలవిరాట్ లక్ష్మీ వెంకటరమణ స్వామి విష్ణు దేవాలయమును దర్శించుకుంటే వాళ్ళు కష్టాలన్నీ తొలగి అష్టశ్వర్యాలు సకల సంపదలను విద్యా, ఉద్యోగం, వివాహం, సంతానం కోరిన వారి కల్లా కోరికలు తీరి కొంగుబంగారమై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటరమణ స్వామి అనుగ్రహం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి అక్కిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఏర్రి స్వామి, శివశంకరప్ప గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, అర్చకులు వాసుదేవరావు పాల్గొన్నారు.

# ఏపీ కౌలు రైతు సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ కౌలు రైతు సంఘం మోపిడి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు రంగారెడ్డి, జిల్లా నాయకులు వెంకటేశులు తెలిపారు. జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు రంగారెడ్డి అధ్యక్షతన శుక్రవారం మోపిడి కౌలు రైతు సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కౌలు రైతు సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా బి సుంకన్న, కార్యదర్శిగా బి. ఇరుపన్న, సహాయ కార్యదర్శిగా బి. ఎర్రమ్మ, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, సుధాకర్, ఓబులేసు, కమిటీ సభ్యులుగా ఏ సత్తమ మరికొందరిని ఎన్నుకున్నట్లు తెలిపారు. కౌలు రైతు సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని అధ్యక్షులు బి సుంకన్న, కార్యదర్శి బి. ఇరుపన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు బి రవి, బి మురళి,వి. వీరాంజనేయులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై గుంతలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుగొండ పావుగడ ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాలు వందల సంఖ్యలో వెళ్తుంటాయి. పెద్ద పెద్ద భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్డు చెదిరిపోయి గుంతలు ఏర్పడ్డాయి. రొద్ధం మండలంలోని పాతర్లపల్లి, తురకాలా పట్నం గ్రామాల మధ్య ఉన్న రహదారి లో ఉన్న గుంతలు కారణంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని ప్రయాణికులు చెబుతున్నారు. రాత్రివేళ ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు దగ్గరకు వెళ్ళే దాకా గుంతలు కనిపించడం లేదని వాపోతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## కేజీబీవీ పాఠశాలలో

## 'బ్లాక్ డే' పై విద్యార్థులకు అవగాహన




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పుల్వామా డే సందర్భంగా గుంతకల్లు ఐసిఐ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి బిందు ఆధ్వర్యంలో శుక్రవారం కేజీబీవీ పాఠశాలలో పిల్లలకు బ్లాక్ డే ఎందుకు జరుపుకుంటున్నామో తెలియచేయటం జరిగింది. అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు తగిన సూచనలు, సలహాలు గణితంలో మార్కులు ఎలా పొందాలా అనే దాని గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మనమ్మ, రాజశేఖర్, రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవి మొదటి వార్షికోత్సవం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండల ఈడిగ, గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పులేరు రోడ్డులోని నాగుల బావి వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో మొదటి వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఉదయం నుండి ఘనంగా ప్రారంభించడం జరిగింది. మొదటి వార్షికోత్సవ పూజా కార్యక్రమాలను నాగేంద్ర ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం గంగపూజ, పుణ్య ఆవాచనము, కలశ స్థాపన, నవగ్రహ రక్షాబంధన కార్యక్రమం, ప్రధాన దేవత అవగాహన అభిషేకం, యాగశాల, ఆరాధనవగ్రహ దేవి కల ప్రధాన, దేవతా హెూమం, పూర్ణ పూర్ణాహుతి, పుష్మాండబలి, చేదున దేవి దర్శనం, అలంకరణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం అన్న ప్రసాద వితరణ, అలాగే గోరంట్ల పట్టణ పురవీధుల గుండా సాయంత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మాతను వెండి రథంపై ప్రత్యేకంగా అలంకరించి, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం ఈడిగ గౌడ సంఘం పెద్దలు జి రామకృష్ణప్ప, పుల్లారెడ్డి, మంగేష్, పూలకుంట రామ్మూర్తి, గిరిశేఖర్, కిరణ్, లక్ష్మీపతి కుల బంధువులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గోరంట శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆలయ సేవా సమితి సభ్యులు గిరిధర్ గౌడ్, ఈవి రంగప్ప, పాలసముద్రం నారాయణప్ప, కొండాపురం వేణుగోపాల్, కొండాపురం టీచర్ రామకృష్ణ, టీచర్ వెంకటేశ్వర్లు, టీచర్ నాగేంద్ర, సాయి ప్రశాంత్, కృష్ణ టైలర్, కుళ్ళాయి స్వామి, ఆనంద్ రామ్, ఇ టైలర్ ప్రకాష్, జయకుమార్, శ్రీనివాసులు, కళ్యాణ్, బూదిలి రవి, కుమార్, విజయ్ చంద్ర పాల్గొన్నారు.

## వేదిక్ గణితంలో జిల్లా స్థాయిలో రెండు, రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విశ్వం ఎడ్యుకేషన్ సంస్థ వారు గణితాన్ని సులభతరంగా వేగంగా చేయడానికి ప్రవేశపెట్టిన వేదిక్ గణితములో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గోరంట్ల మండలం ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని వరలక్ష్మి జిల్లాలో రెండవ స్థానం సాధించింది. జనవరి 5న వేదిక్ మాథ్స్ జోనల్ లెవెల్ కాంపిటీషన్లో సత్య సాయి జిల్లా నుండి రెండవ స్థానం సాధించింది. అదేవిధంగా ఫిబ్రవరి 9న విజయవాడలో జరిగిన స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో మూడో స్థానం సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు, కరస్పాండెంట్ సుబ్రమణ్యం, వేదిక్ గణిత ఉపాధ్యాయురాలు నాగేశ్వరి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినికి విశ్వం ఎడ్యుకేషన్ సంస్థ వారు బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

**- ఉరవకొండ ఎస్ఐ జనార్ధన్ నాయుడు**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆటో చోదకులు ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చడం బాధ్యతగా తీసుకోవాలని, రోడ్డు భద్రత నిబంధనలు అతిక్రమించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు హెచ్చరించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా స్థానిక కవిత హెూటల్ కూడలి వద్ద ఎస్సై జనార్ధన్ నాయుడు, గుంటకల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. వి రాజబాబు తో కలిసి శుక్రవారం ఆటో చోదకులకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటోలు వేగంగా నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని చెప్పారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించరాదని హెచ్చరించారు, భారీ శబ్దాలు కలిగిన స్పీకర్లను వినియోగించరాదని తెలిపారు. మద్యం సేవించి ఆటో నడప రాదని, లైసెన్సు లేకుండా ఆటోలో ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని చెప్పారు. లైసెన్స్ లేనివారు మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే, త్వరగా వచ్చేలా తమ వంతు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, ఆటో చోదకులు పాల్గొన్నారు.

# ఏవో భూషణంపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కమిటీ కార్యదర్శి బి సురేష్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మహిళా ఉద్యోగుల, ప్రజల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న ఆఫీస్ ఏవో భూషణం పై విచారణ జరిపించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా డిప్యూటీ తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ కు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా బి సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో మహిళా సబార్డినేట్లుగా పనిచేస్తున్న మహిళలతో ఆఫీసుకు సంబంధించిన విధులను మాత్రమే నిర్వహించాలి, కానీ ఆఫీస్ ఏవో భూషణం మహిళ సభార్డినేట్లతో కాంపౌండ్ లో ఉన్న చెత్తను, ఆఫీస్ రూముల ను క్లీన్ చేయించడం, బాత్రూములను శుభ్రం చేయించడం, అధికారులు తిన్న అన్నం ప్లేట్లను, గ్లాసులను శుభ్రం చేయించడం జరుగుతున్నది. ఈ విషయాలు మీడియా ప్రతినిధులకు తెలియడంతో ఏవో భూషణాన్ని పై విషయాల మీద ప్రశ్నించడంతో మీరు ఎవరు నన్ను ప్రశ్నించడానికి, నా పర్మిషన్ లేకుండా కార్యాలయంలోకి ఎందుకు వచ్చినారు అని, మీ మీద పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించి భయపెట్టాలని చూడడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం. ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వానికి ప్రజల మధ్యన మీడియా వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుంది అధికారులు చేసే అవినీతి అక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా ప్రజాస్వామ్యంలో మీడియా కీలకంగా ఉంటూ ప్రజల పక్షం వహించడం జరుగుతుంది. తక్షణమే ఏవో భూషణం పై విచారణ జరిపించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నామని, లేనిపక్షంలో పై విషయాల మీద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, రామాంజనేయులు, కమిటీ సభ్యులు షేక్షావలి, భాష, హనుమంతు, నారాయణ, విశ్వనాథ్, రాందాస్, గోపి నాయక్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# కొర్రకోడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

**-ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి వీరపాండియన్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి మండల నాయకుడు గోపాల్**



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండన్ ఐఏఎస్,కు కూడేరు మండల బిజెపి నాయకుడు గోపాల్ కొరకుడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా బీజేపీ నాయకుడు గోపాల్ మాట్లాడుతూ కూడేరు మండలం కొర్రకోడు గ్రామ పంచాయతీ నందు 2023 లో పి హెచ్ సి మంజూరు అయిన విషయం తెలిసిందే. క్లస్టర్ 2 కింద సుమారు 10 గ్రామాలు ఉండగా వాటిలో కరుట్లపల్లి, పి. నారాయణపురం, జయపురం, చోళసముద్రం, కొర్రకోడు, పిఎబిఆర్, జల్లిపల్లి, హంసాయపల్లి, ఉదిరిపికొండ, యుకే తాండా, మరుట్ల 1, 2, 3 గ్రామాలు క్లస్టర్ 2 కిందకి వస్తాయని బిజెపి మండల నాయకుడు బోయ గోపాల్ హెల్త్ కమీషనర్ వీరపాండ్యన్ కు వివరించారు. కొర్రకోడు గ్రామ రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 324-3 లెటర్ నందు సుమారు 2 ఎకరాలు ఇప్పటికే గ్రామ ప్రజలు విజ్ఞప్తి మేరకు కేటాయించడం జరిగిందని గోపాల్ కమీషనర్ కు తెలిపారు. తక్షణమే ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పి హెచ్ సి నిర్మాణం చేపట్టాలని గోపాల్ డిమాండ్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణ

# ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

**బి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా. సి. తిరుపాలు**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను కూటమి ప్రభుత్వం వెంటనే ప్రారంభించి త్వరితగతిన అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా. సి తిరుపాలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.సి. తిరుపాలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసిరిపాటి బ్రహ్మయ్య నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర యూనిటీగా చేసి మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వానికి కోరారు. నాగభూషణం నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ లోకి కండువాలు కప్పి 80 మంది చేరారని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, తోళ్ల పరిశ్రమను ప్రారంభించి ఎస్సీలకు ఉపాధి కల్పించాలని, అర్హులైన దళితులందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని తిరుపాలు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ భీమ లింగ జిల్లా కన్వీనర్ గురుమూర్తి ఎమ్మార్పీ సీనియర్ నాయకులు సింగనమల పాండు, కూడేరు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ ఆనంద్ మహిళా నాయకురాళ్లు రాధిక విజయలక్ష్మి కంబదూరు బాబు సెట్టూరు బాబు, వెట్టి , గంపల రామాంజనేయులు, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్య పంటలపై

# అవగాహన సదస్సు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం సోదనపల్లి యూనిట్ పెరవలి గ్రామంలో అనంతపురం జిల్లా గుత్తి డివిజన్‌సిటీ అండ్ ఐఓ డిపిఎం లక్ష్మా నాయక్ ఆదేశాల మేరకు డీపీఎంయు ఆఫీస్ నుండి విచ్చేసిన పీఎం నరేంద్ర సమక్షంలో రైతు జయమ్మ పొలంలోని 1.5 ఎకరాలో టిఎండిఎస్6 రకాల ప్రధాన పంటలు,20 రకాల జీవ వైవిధ్య పంటల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి ఘనా జీవామృతంతో పాటు విత్తడం జరిగింది. మౌనిక డబ్ల్యుఓ జనార్ధన్ పొలంలో 20సెంట్లలో ఏటీఎం మోడల్ ను బెడ్స్ వేసి విత్తనాలను శుద్ధి చేసి,ఘనా జీవామృతం వేసి మోడల్ షోయింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సిబ్బంది నరేంద్ర, డివిజన్ సిబ్బంది,రైతులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# 15 నుండి ప్రాక్టికల్ పరీక్షలు - ప్రిన్సిపల్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఫిబ్రవరి నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఇంటర్ సెకండ్ విద్యార్థులకు మరియు ఒకేషనల్ ఫస్ట్ సెకండ్ విద్యార్థులకు ప్రయోగ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించబడును. ఈ పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు గురుకుల కళాశాల విద్యార్థులు అందరూ ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించబడును. ఈ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు మొత్తం 165 మంది జనరల్ విద్యార్థులు మరియు 57 ఒకేషనల్ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. ప్రయోగ పరీక్షల కేంద్రానికి విద్యార్థులు ఒక అరగంట ముందు హాజరు కావాలి అని తెలిపారు. అలాగే 16వ తేదీ నాడు ఆదివారం నాడు కూడా ప్రయోగ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు విషయాన్ని గమనించగలరు అని తెలిపారు. అలాగే ఈ పరిక్షలు మొత్తం సీసీ కెమెరాలు మధ్యలో నిర్వహించబడును. ప్రస్తుతానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని కాలేజీ ప్రిన్సిపల్ ఆంజనేయులు తెలిపారు.

# శ్రీ శివ స్వాముల వారి ఊరేగింపు కార్యక్రమం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలోన శివ స్వాముల ఆధ్వర్యంలో శ్రీ భవాని శంకర్ ఆలయంలో తెల్లవారుజామున శివ స్వాములుగా శ్రీ భవాని శంకర విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కార్యక్రమం సందర్భంగా శ్రీ శివ స్వాములు శుక్రవారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ శివపార్వతుల పట్టమును ఉంచి రథం మీద ఊరేగింపును శ్రీ శివ స్వాముల అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో శివ స్వాములు అఘోరాలను తలపించేలా స్వాములు వాళ్లంతా బూడిదను పూసుకొని అఘోర స్వాముల వల్లే శివ సాధువులు కనిపించారు. స్వామివారిని ఊరేగింపు కార్యక్రమాన్ని బ్రహ్మసముద్ర గ్రామంలోని పురువీదుల గుండా రథం మీద శ్రీశైలం మల్లన్న పాటలతో శివ స్వాములు ఆటపాటలతో నృత్యాలతో గ్రామములో రంగురంగుల కాంతులతో నడుమ భక్తులందరూ ఆనందోత్సవాలు నడుమ మునిగి తేలారు. ఈ ఊరేగింపు కార్యక్రమం నందు స్వామి గోవిందు, గురుస్వామి వెంకటేశులు, శివ స్వాములు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య

# విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**- బిసిఆర్ దాస్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మోన్టరింగ్ కమిటీ సభ్యులు బీసీ ఆర్ దాస్ జిల్లా ఉన్నతాధికారులను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి కార్యక్రమంలో బి సి ఆర్ దాస్ పాల్గొని మాట్లాడారు. దామోదరం సంజీవయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మొదలు పెట్టడం హర్షణీయమని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దామోదరు సంజీవయ్య నిరాడంబర జీవితం గడిపారని ,ఏపీ ఏర్పడిన తర్వాత రెండవ ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలు 60 రోజులు 1960 నుంచి 1962 వరకు ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేసే పింఛన్ రూ. 25 రూపాయలు నెలకు అప్పుడే ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 6 లక్షల ఎకరాలు బంజరు భూములు, కులాల కతీకంగా పంపిణీ చేయడం, జీవో నెం .559 జారీ చేసి ప్రమోషన్లలో ఎస్సీ/ఎస్టీ బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం ఎస్సీ/ఎస్టీలకు రిజర్వేషన్ 14 నుంచి 17 కు బీసీలకు 24 నుంచి 38 శాతానికి పెంచడం తదితర శాశ్వత పథకాలు ఏపీ ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలిగే విధంగా పాలనను కొనసాగించారనీ కొనియాడారు. అన్ని దళిత ప్రజా సంఘాలు మరియు మేధావులు దామోదర్ సంజీవయ్య విగ్రహం పెట్టాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సూరి ,దొడ్డప్ప , జెసి.శేఖర్ , సప్లయర్స్ శివ ,రామాంజి ,శీన,చంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆప్తుడు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న నాయకుడిని కోల్పోయాం

### – మంత్రి సత్య కుమార్ యాదవ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్దాలుగా అన్ని వర్గాల వారికి చేయుట అందిస్తూ వారికి అండగా ఉంటూ, తన వంతు సామాజిక సేవలు అందించిన గడ్డం రాజగోపాల్ అకాల మరణానికి గురికావడం బాధాకరమని, ఆయన లేని లోటు తీర్చలేనిదని రాష్ట్ర వైద్య విద్యా ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గత కొద్ది కాలంగా క్యాన్సర్ వ్యాధికి గురై చికిత్స పొందుతూ మృతి చెందిన ధర్మవరం నియోజకవర్గ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ కుటుంబీకులను శుక్రవారం మండలంలోని మద్దన్నగారి పల్లి లోని వారి స్వగృహంలో పరామర్శించి, ఆ కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి సత్య కుమార్ హామీ ఇచ్చారు. స్వశక్తితో చిరుప్రాయంలోనే ఉన్నత స్థాయికి చేరుకొని పలువురికి అండగా నిలుస్తూ, సామా జిక సేవలు అందించిన గడ్డం రాజగోపాల్ ఆశయ సాధనకు వారి కుటుంబానికి తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బీజేవైఎం కుల్లాయప్ప, నరసింహ యాదవ్, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా మూలకంటేశ్వరి అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన

### –హాజరైన తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద ప్రసిద్ధి చెందిన శ్రీ మూలకంటే శ్వరి అమ్మవారి విగ్రహ పునః ప్రారంభ కార్యక్రమం శుక్రవారం ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో భాగంగా తొలుతగా ఆలయ అర్చకులు గుండుమల తిప్పేస్వామి, తెదేపా నాయకులకు శాలువా కప్పి, పూల మాల వేసి సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులతో వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థ ప్రసాధాలను ఆలయ అర్చకులు నాయకులకు అందచేశారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్లు,, నాయకులు, భక్తాదులు, మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ ప్రతాప్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : పెనుకొండ పట్టణంలోని శ్రీ పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం అధికారిగా చరిత్ర అధ్యాపకుడైన డాక్టర్ ప్రతాప్ ని శ్రీకృష్ణదేవరాయ విద్యాలయ జాతీయ సేవా పథకం ఆర్డినేటర్ ప్రొఫెసర్ మురళీధర్ ఆదేశాలు జారీ చేశాడు. గతంలో డాక్టర్ ప్రతాప్ జాతీయ సేవా పథకంలో చేసిన సేవలు రక్తదాన శిబిరం ,పచ్చదనం పరిశుభ్రత మరియు మూఢనమ్మకాలపై అవగాహన ముఖ్యంగా ఎయిడ్స్ పట్ల అప్రమత్తత మొదలగు వాటి పై గ్రామాల్లో ప్రచారం చేయడమే కాకుండా గతంలో దత్తత గ్రామాలైన కంబాలపల్లి ఆడదాకులపల్లి,ఇస్లాపురం గ్రామాల్లో పరిశుభ్రత పనులను చేపట్టడం, గుంతలుగా ఉన్న రోడ్లను కూడా మట్టి వేసి శ్రమదానం చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు సేవలు దృష్టిలో ఉంచుకొని ఎన్ఎస్ఎస్ అధికారిగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ అధికారిగా నన్ను నియమించినందుకు కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు మరియు అధ్యాపకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ కళాశాల పేరును మరి సమాజంలో ఉన్నటువంటి మూఢనమ్మకాలు, పరిసరాల పరిశుభ్రత, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై తప్పకుండా తన వంతు అవగాహన కార్యక్రమాన్ని ప్రజల్లో కల్పిస్తానని తెలియజేశారుఇస్తానని తెలియజేశారు

## పుల్వామా దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి మహర్షి రామాలయం ఎదురుగా శుక్రవారం వాల్మీకి రామాలయం అధ్యక్షులు గొర్ల రవికుమార్ ఎక్స్ సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14 నా సి ఆర్ పి ఎఫ్ కాన్వాయ్ పై జరిగిన దాడిలో 41 మంది జవాన్లు వీరమరణం పొందిన ఘటనలో భాగంగా నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం వాల్మీకి సంఘం అధ్యక్షులు గొర్ల రవికుమార్ , ఉపాధ్యక్షుడు అగ్రహారం కేశవ, కనుముక్కల కేశప్ప, జనని డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ జీవన్ గణేష్, డిష్ నాగరాజు, లక్ష్మయ్య, పూల శివప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి గౌతం తదితరులు పాల్గొన్నారు.

### పేదరికం నుంచి వచ్చి ఎంతో గొప్ప స్థాయికి

# ఎదిగిన వ్యక్తి దామోదర సంజీవయ్య



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : ప్రతిభకు కులం మతం ఏమీ అడ్డు రావని చాటి చెపుతూ అతి చిన్న వయసులోనే గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయుడు దామోదర సంజీవయ్యని జిల్లా ఎస్పీ వి రత్న తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జిల్లా ఎస్పీ వి రత్న దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో సాధారణ మైన ఒక దళిత కుటుంబంలో జన్మించి కర్నూల్ అనంతపురంలో కూడా విద్యాభ్యాసాన్ని అభ్యసించడం జరిగిందన్నారు. ఒక చిన్న గుమస్తా ఉద్యోగం నుండి ప్రారంభమైన జీవితం మంచి విద్యావంతుడుగా గొప్ప వ్యక్తిగా అంచలంచెలుగా ఎదుగుతూ రాజకీయ వైపు మనసు మళ్లించి ఆంధ్రప్రదేశ్ రెండవ, తొలి దళిత ముఖ్యమంత్రి అయ్యారన్నారు. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులను నిర్వహించారు. రెండుసార్లు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కూడా పనిచేయడం ఈయన ప్రత్యేకత. ఈయన కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా 38 ఏళ్ల చిన్నవయసులోని ముఖ్యమంత్రి అయిన ఘనత దామోదర సంజీవయ్యకే దక్కిందన్నారు. 1976లో ఎన్నికల ప్రచార సమయంలో విజయవాడ నుంచి హైదరాబాద్ కు వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదము నుంచి పూర్తిగా కోలుకోలేక మరణించారు. ఇలాంటి గొప్ప మహనీయుల సేవలను మనమందరం స్మరించుకోవాలి అని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐ లు మహమ్మద్ వలి, మహేష్, ఆర్ఎస్ఐ లు వీరన్న, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి దళిత ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య 104వ జయంతిని పురస్కరించుకొని ఆయన చదివిన కాలేజీలో అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో 1938 నుంచి 1942 వరకు చదివి ఇక్కడే వారు డిగ్రీ కంప్లీట్ చేశారు. ఈ విషయాన్ని తెలుసుకొని ఆర్ట్స్ కాలేజ్ లోనే ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం చిత్రపటాన్ని ఆర్ట్స్ కాలేజ్ కు బహుకరించారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ , ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ అధికారిణి డాక్టర్ రజిత, జిఎస్టి డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జీవిత విశేషాలు, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి సమయంలో చేసిన సామాజిక కార్యక్రమాలు సామాజిక సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, మొట్టమొదట దళిత ముఖ్యమంత్రిగా చిన్న వయసులోనే చేపట్టడం మరియు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు ఉండడం, ముగ్గురు ప్రధాన మంత్రుల కాలంలో మంత్రిగా కొనసాగడం, అనేక సామాజిక చట్టాలను అమలు చేయడం ఇవన్నీ కూడా ఆయన జీవితంలో విశేష ఘట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, అసోసియేట్ ప్రెసిడెంట్ పాల్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ లు పుష్పలత, వినోద్ కుమార్, జిల్లా ట్రెజరర్ నరేష్, సలహా సంఘ సభ్యుడు మునిస్వామి, లీగల్ అడ్వైజర్ లు నాగన్న, రంగనాయకులు, రిపోర్టర్ నరసింహులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లు నరసింహులు, కటారి ఆనంద్, అసోసియేట్ స్టేట్ ప్రెసిడెంట్ కంబన్న, మాస్టర్ మైండ్ కాలేజ్ అధినేత పిడుగు బసయ్య, జన విజ్ఞాన వేదిక స్టేట్ సెక్రటరీ గోపాల్ నాయక్, లెక్చరర్స్ రామాంజనేయులు, పద్మావతి, సహదేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ అనంతలో వామపక్ష పార్టీల నిరసన ర్యాలీ




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ఎన్డీయే కూటమి ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలకు, ఉపాధి కూలీలకు, కార్మికులకు ముఖ్యంగా వ్యవసాయ రైంతాగానికి తీవ్రంగా నష్టము కలిగే విధంగా కేంద్ర మంత్రి నిర్మలా శీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ శుక్రవారం వామపక్ష పార్టీల ఆద్వర్యంలో అనంతపురం నగరంలో నిరసన ర్యాలీ అనంతరము క్లాక్ టవర్ వద్ద ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదల వ్యతిరేక బడ్జెట్టన్నారు. ఒకరకంగా మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్గించే బడ్జెట్ అయినా పేదలకు, వ్యవసాయరంగానికి, ఉపాధి హామీ పథకానికి తక్కువ బడ్జెట్ కేటాయించడం దుర్మార్గమన్నారు. ఈ బడ్జెట్ ను సంపన్నుల దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టారన్నారు.రూ. 12 లక్షల ఆదాయం వచ్చేటివారికి ఇన్ కమ్ ట్యాక్స్ లేకుండా మినియాంప్ ఇచ్చారు. దేశంలో 8 కోట్ల మంది జాబ్ కార్డులు ఉన్నటువంటి వారు ఉన్నారని వారు పనులు లేక బతుకు తెరువు కోసం వలసలు వెళుతున్నారనేది ప్రభుత్వం మరిచిందన్నారు. వలసలు వెళ్లే వారిని ఆదుకొనుటకు ఈ ప్రభుత్వం కృషి చేయాల్సింది పోయి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి రూ. 86 వేల కోట్ల కేటాయించడం దారుణం అన్నారు. ప్రదావని నరేంద్ర మోడీ 25 కోట్ల జనాభా అబివృద్ధి చెందారని చెప్పే వాటిలో నిజం లేదన్నారు.25 కోట్ల మంది ఆర్థికంగా అభివృద్ధి చెంది ఉండుంటే? 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నామని ఎందుకు చెప్తున్నారు. దీనికి మోడీ సమాధానం చెప్పాలి. నరేంద్ర మోడీ, నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ను వామపక్ష పార్టీలుగా వ్యతిరేకిస్తున్నాం. బడ్జెట్ పై దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నామన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధర కల్పించాలని స్వామినాథన్ సిఫారసులు అమలు పరచాలని దీర్ఘ కాలంగా రైతాంగ పోరాటం జరుగుతున్నప్పటికీ కేంద్రం ప్రభుత్వం నిర్లక్ష్య దొరిని అవలంబిస్తుందని జాఫర్ ఆరోపించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనగా కిర్యత్యారీమువరకు వర్గాల పట్ల నిర్లక్ష్యము వహించడం ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెటే నిదర్శనం అన్నారు. రాష్ట్ర అమరావతి, పోలవరంకు కేంద్ర ప్రభుత్వం అరకొర విధులు కేటాయించడం దగదన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణయ్య, ఎఐటియుసి జిల్లా నాయకులు వి.కె.కృష్ణుడు గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు గుండ్లకొండ రామాంజనేయులు నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా,సిపిఎం జిల్లా నాయకులు రామిరెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు నాగరాజు, పులి కృష్ణ, ఎస్ యు సి ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తారల సందడికి సన్నద్ధం

## కర్నూలులో ఈ శనివారమే ప్రేమకు వేళాయరా కార్యక్రమం




అనంతపురం, మేజర్ న్యూస్ : కర్నూలులో ఈ శనివారం సాయంత్రం 5 గంటలకు జీ తెలుగు తారలు సందడి చేయనున్నారు. వినోదాత్మక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు సీరియల్ తారలను ప్రత్యక్షంగా కలిసేలా ఈ అవకాశం ఈ కార్యక్రమం తో కల్పిస్తున్నట్లు తెలిపారు. జీ తెలుగు సీరియల్ నటీనటులైన చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి, జానకి రామయ్య గారి మనవరాలు ఉమ్మడి కుటుంబ నటీమణులు కర్నూలులో నిర్వహించే ప్రేమకు వేళాయరా కార్యక్రమంలో పాల్గొని సందడి చేయనున్నట్లు జీతెలుగు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కర్నూల్ లోని ఏపీ ఎస్ పీ 2వ బెటాలియన్ గ్రౌండ్, వెంకటేష్ అవుట్ డోర్ స్టేడియం గ్రౌండ్ ను వేదికగా చేసుకొని ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కళాకారుల కాలనీలో వ్యక్తి గుండెపోటుతో మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని కళాకారుల కాలనీలో గుండెపోటుతో మహేష్ నాయుడు (44) అనే వ్యక్తి మృతి చెందాడు. నగరంలో వివాహానికి హాజరైన ఆయన తన స్నేహితుడి ఇంటిలో నిద్రించగా ఉదయం అతనిని ఎంత సేపు మెలకువ చేసిన అతను లేవకపోవడంతో అతని స్నేహితులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### వల్లభనేని వంశీపై చర్యలు తీసుకోవాలి

### - టిడిపి మైనారిటీ నాయకుడు బి ఎం నాదేఅలి



రాయదుర్గం, మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని గురువారం ఆంధ్ర పోలీసులు అరెస్టు చేయడం వల్ల సంకల్ప సిద్ది బాధితుల్లో ఆనందోత్సాహం నిండిందని మైనార్టీ నాయకులు బి ఎం నాదేఅలి తెలియజేశారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియా తో మాట్లాడారు. వల్లభనేని వంశీ సంకల్ప సిద్ధి అనే సంస్థ ద్వారా ఆన్లైన్ చైన్ లింక్ వ్యాపారం లో షాడోలా వెనుక నుండి నడిపిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది సామాన్యమైన ప్రజలను వంచించారని ఆరోపించారు. పెట్టుబడికి మించి ఆదాయాన్ని చూపిస్తామని నమ్మించి సంకల్ప సిద్ధి సంస్థ అనేకమంది వద్ద వేల కోట్ల రూపాయలను దోచుకున్నారన్నారు. ఇటువంటి సంకల్ప సిద్ధి స్కామును గత వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. రాయదుర్గం తో పాటు కళ్యాణదుర్గం లో సంకల్ప సిద్ధి సంస్థలో 18 కోట్లు పెట్టుబడులు పెట్టి మోసానికి గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది సుమారు రూ.2వేల కోట్ల వరకు డబ్బులు మోసపోయినట్లు తెలిపారు. కావున సంస్థలో షాడో భాగస్వామిగా ఉన్న వల్లభనేని వంశీని సీబీఐ పూర్తి స్థాయిలో విచారించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన వల్లభనేనిని అరెస్టు చేయడం పై కూటమి ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. అలాగే సంకల్ప సిద్ధి స్కాం బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన భారత దేశ పంచాయతీ పరిషత్ ప్రెసిడెంట్



లేపాక్షి,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనాశశ్వర వీరభద్ర స్వామి ఆలయంను "ఆల్ ఇండియా పంచాయతీ పరిషత్ ప్రెసిడెంట్ ", "మాజీ విద్యుత్ కారా?నే కర్ణా టక చైర్మన్ "విశాల ఈశ్వర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. మొదటగా ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు ప్రత్యేకంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో నరసింహమూర్తి, సెక్రటరీ రమేష్ బాబు దంపతులకు జ్ఞాపికలను అందజేసి, దుశ్యాలువులతో ఘనంగా సత్కరించారు. అనంతరం దేవాలయం యొక్క విశిష్టత గురించి పురావస్తు శాఖ గైడ్ల వద్ద ద్వారా తెలుసుకుని ఆశ్చర్య చికితలయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నరసింహ మూర్తి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలని రోడ్డుపై బైఠాయించిన మహిళలు

## తాగునీటి సమస్యను తక్షణ పరిష్కారం చూపిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం సీ.బండమీదపల్లి గ్రామంలో తాగునీటి కోసం మహిళలు రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు.గత కొద్ది రోజులుగా బీసీ కాలనీలో నీటి సమస్య వుందని ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన సమస్య పరిష్కారం కాలేదని తెలియజేశారు. దీంతో నీటి సమస్య తీరకపోవడంతో మహిళలు బిందెలతో అనంతపురం,తాడిపత్రి ప్రధాన రహదారిపైన నీటి బిందెలతో రోడ్డుపై బైఠాయించారు. నీటి సమస్యకు ఎమ్మెల్యే తక్షణ పరిష్కారం...: శింగనమల మండలంలోని బండమీదపల్లి గ్రామానికి దగ్గర అనంతపురం నుండి తాడిపత్రికి వెళ్లే సిక్స్ వే లైన్ల రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో నీటి సరఫరా పైప్ లైన్ దెబ్బతిందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు. సమస్య కాస్తా సోషల్ మీడియాలో వచ్చిన తక్షణమే పైప్ లైన్ పనులు పూర్తి చేసేలా ఆదేశాంచడంతో పాటు బీసీ కాలనీకి నీటి సరఫరా చేపట్టినట్లు తెలియజేశారు.అధికారులను గ్రామానికి పంపి,నీటి సరఫరా పైప్ లైన్ మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసేలా



ఆదేశాంచడంతో పాటు తాత్కాలికంగా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామంలోని ఇతర సమస్యలు కూడా పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.దీంతో బండమీదపల్లి మహిళలు, గ్రామస్థులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

# సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సైబర్ నేరాలను నియంత్రించడం మరియు అరికట్టడం కోసం ప్రజలు అవగాహన కలిగి ఉండాలి అని అనంతపురం జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఒక డిజిటల్ డిస్ప్లే వాహనాన్ని కేటాయించడం జరిగింది, ఆ వాహనం ద్వారా ఈరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు కే ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్, ఎస్ ఎస్ బి ఎన్ జూనియర్ కాలేజీ, ఐటిఐ గర్ల్స్ , బాయ్స్ కాలేజీ, ఎస్ వి డిగ్రీ కాలేజీ, ఎస్ వి జూనియర్ కాలేజీ, నారాయణ జూనియర్ కాలేజీ, మరియు విద్యుత్ నగర్ సర్కిల్ నందు అనంతపురం టూ టౌన్ ఇన్స్పెక్టర్ మరియు , వసీం అక్రమ్, రాజశేఖర్, నాగభూషణం అందరూ కలిసి సుమారుగా 1500 మంది విద్యార్థులకు మరియు ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ, వారిలో చైతన్యం తీసుకొస్తూ, సైబర్ నేరాలు జరగకుండా పాటించవలసిన జాగ్రత్తలు సూచనలను వారికి తెలియజేయడం జరిగింది.

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నీలం సంజీవరెడ్డి మైదానం నందు సైబర్ సురక్ష అవగాహన కార్యక్రమం ఎల్ఈడి ద్వారా ప్రదర్శించడమైనది ఇందులో సుమారు 500 మంది ప్రజలు పాల్గొన్నారు .

అదేవిధంగా మారుతి నగర్ ఫస్ట్ క్రాస్ ఉదయము 8.00 గంటల



సమయములో సైబర్ సురక్ష అవగాహన కార్యక్రమంలో సుమారు 80 మంది ప్రజలు పాల్గొన్నారు.

అదేవిధంగా ఉదయము 11 గంటల సమయంలో కాగ్నిజెంట్ జూనియర్ కాలేజీలో ఎల్ఈడి ద్వారా సైబర్ సురక్ష కార్యక్రమము ఏర్పాటు చేయడం అనేది ఇందులో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.4 అదేవిధంగా చైతన్య స్కూల్ నందు మధ్యాహ్నము 12 గంటల సమయంలో సురక్ష కార్యక్రమం ఎల్ఈడి ద్వారా ప్రదర్శించడం అనేది ఇందులో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు మొత్తం మీద 930 మందికి ఎల్ఈడి ద్వారా సైబర్ సురక్ష కార్యక్రమం పైన అవగాహన కల్పించడమైనది.

# దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

శింగనమల,మేజర్ న్యూస్ : నీతి,నిజాయితీకి, నిరాడంబరకు దామోదరం సంజీవయ్య నిలువెత్తు రూపం అని ఎంపీడీఓ భాస్కర్ రాయల్, ఎంఈఓ నరసింహరాజు లు తెలియజేశారు.ఆంధ్రరాష్ట్ర మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను శింగనమల ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టింది దామోదరం సంజీవయ్యే అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వీర జవాన్లకు

# ఘన నివాళి

తాడిపత్రి మేజర్ న్యూస్ : పుల్వమా ఘటనలో అమరులైన జవాన్లకు తాడిపత్రి పట్టణంలో బిజెపి నాయకులు శుక్రవారం నివాళులర్పించారు. భారతీయ జనత పార్టీ తాడిపత్రి రూరల్ మరియు పట్టణ శాఖల ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14 న జమ్మూ కాశ్మీర్ లో పుల్వామ లో పాకిస్థాన్ ఉగ్రవాదులు గ్రెనేడ్ లతో దాడి చేయడం తో దాదాపు 40 మంది భారతీయ ఆర్మీ జవానులను స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుణ్ణి స్మరిస్తూ మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ రూరల్ అధ్యక్షులు బి.వి. శేషానంద రెడ్డి , పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్ రాజు ,సీనియర్ నాయకులు శింగరి లక్ష్మీనారాయణ ,పూర్వపు రూరల్ అధ్యక్షులు రాంబాబు ,జిల్లగ్రంధాలయ కన్వీనర్ గంగాధర్ యాదవ్,చేనేత జిల్లా ఉపాధ్యక్షులు పరిసె నారాయణస్వామి, వీరభద్రయ్య గారు,సుధాకర్ రెడ్డి , అనంత శివారెడ్డి, రామచంద్ర రెడ్డి , బారతీయ జనతా పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



## దామోదరం సంజీవయ్యకు ఘన నివాళి

**అనంతపురం రూరల్ మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని అనంతపురం రూరల్‌మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివాకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ గుజ్జుల వరలక్ష్మి, జడ్పిటిసి జూటూరు చంద్రకుమార్ హాజరై కార్యాలయ అధికారులు, ఉద్యోగులతో కలిసి



దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జడ్పిటిసి చంద్ర కుమార్ మాట్లాడుతూ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత దామోదరం సంజీవయ్య అన్నారు. ఆనాడు అనేక సంక్షేమ పథకాలు సంస్కరణలు తెచ్చి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి మహోన్నతమైన వ్యక్తి దామోదరం సంజీవయ్య కొనియాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దామోదరం సంజీవయ్యను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీర జవాన్లకు నివాళులు

**నంబుల పూలకుంట, మేజర్‌న్యూస్:** పుల్వామా ఉగ్రదాడిలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన



సైనికులకు శుక్రవారం మండలంలోని దిగువ గూటిబైలు గ్రామం నందు భారతీయ జనతా పార్టీ జిల్లా సమాచార హక్కు కన్వీనర్ జయ రాములు నివాళు లర్పించారు. దేశ ప్రజలందరూ ఇవాళ స్వేచ్ఛగా, సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నారంటే దేశ సరిహద్దుల్లో మన కోసం సైనికులు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని తెలిపారు. మనకోసం వారి కుటుంబాలను వదులుకొని దేశ సేవలో ఉన్నారని, పుల్వామా లో జరిగిన ఉగ్ర దాడిలో 40 మంది సైకులు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని వారందరిని స్మరించుకుంటూ నివాళులర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమనారి, రామాంజులు, ఆంజనేయులు, సుబ్బన్న, భాస్కర్, ఆదెన్న, కొండమ్మ, మల్లీశ్వరి, ఆదెమ్మ, లక్ష్మి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**అనంతపురం రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి, దివంగత దామోదర సంజీవయ్య 104వ జయంతిని శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆ సంస్థ కార్యదర్శి రమా ఆధ్వర్యంలో నిర్వహించారు. దామోదరం సంజీవయ్య చిత్రపటానికి ఆమె గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ



సంస్థ కార్యదర్శి రమా మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందించిన సేవలు మరువలేని వని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం దామోదర్ సంజీవయ్యకు నివాళులు

**ఓబుళదేవరచెరువు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత సీఎం స్వర్గీయ దామోదర్ సంజీవయ్య జయంతిని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో వేర్వేరుగా ఆయా శాఖల అధికారులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ సీఎం దామోదర్ సంజీవయ్య చిత్రపటానికి తాసిల్దార్ అనంత చారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఎంపీపీ పర్వీన్ భాను షామీర్ పూలమాలతో నివాళులు అర్పించారు. తాసిల్దార్ ఎంపీడీవో మాట్లాడుతూ దళిత బాంధవుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి దళిత ముఖ్యమంత్రి రాష్ట్రానికి చేసిన సేవలు ఎంతో విలు వైనవన్నారు. ఆయన ఆశయ సాధనలో మనం ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు బాలప్ప, రమణ, శ్రీలత, సిబ్బంది కొండయ్య, రంగప్ప, విశ్వనాథ్ రెడ్డి, స్థానికులు రాము, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగ సంఘం సంజీవయ్యకు నివాళులు

**హిందూపురం మేజర్‌న్యూస్:** సాధారణ ప్రజానీకం కోసం నిరంతరం అహర్నిశలు కృషిచేసిన మహానాయకుడు దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా హిందూపురం యన్.జి.ఓ. హోం నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి వారి యొక్క సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆంద్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కటిక జయరాం, హిందూపురం విశ్రాంతి ఉద్యోగులసంఘ నాయకులు, విశ్రాంతి ఉపాధ్యాయులు ఓబులేసు , శ్రీనివాసులు, నారాయణ , కే, రామకృష్ణ, నంద కుమార్, విశ్రాంతి పి.డి.జయకుమార్ విశ్రాంతి డిప్యూటీ తాసిల్దార్ శివన్న, విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగి శివప్ప , విశ్రాంతి ఉపాధ్యాయులు నిత్యానాథ్, ముని రంగుడు, బైలప్ప, యుటియుసి నాయకులు



శ్రీనివాసులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ఇది నిజాయితీకి మారుపేరు అలాంటి మహనీయుడు జయంతి కార్యక్రమం జరుపుకోవడం మహా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## ప్రజల మనోభావాలకు అనుగుణంగా బ్రిడ్జి నిర్మించండి

### ఎన్‌హెచ్‌ఏఐ రీజినల్ అధికారికి ఎంపీ, ఎమ్మెల్యేల విజ్ఞప్తి

**రాయదుర్గం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని డి.హీరేహాల్ మండల కేంద్రం పరిధిలో 150ఏ నెంబర్ జాతీయ రహదారిపై ప్రజాభీష్టానికి అనుగుణంగా బ్రిడ్జి నిర్మించాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ బెంగళూరు ప్రాంతీయ అధికారి బ్రహ్మాకర్ కు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. బెంగళూరులోని ఎన్ హెచ్ఏ ఐ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఇదే అంశంపై నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శి, ఆ సంస్థ ఛైర్మన్లను విడివిడిగా కలసి వినతిపత్రాలు సమర్పించిన విషయం విధితమే. బ్రిడ్జి అంచనా రూపకల్పన దిశలో రహదారిపై వాహనాల రద్దీ అంశం పై దృష్టి సారించలేదని వివరించారు. దాంతో ప్రస్తుతం పెరిగిన వాహన రద్దీ తో పాటు స్థానికులు, పాఠశాల విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. గ్రామం మధ్యలో జాతీయ రహదారిని దాటడానికి నిత్యం అనేక ఇబ్బందులు ఎదురవు తున్నాయని పేర్కొన్నారు. బాక్స్ మోడల్‌లో బ్రిడ్జి నిర్మిస్తున్నందున గ్రామాన్ని రెండు భాగాలుగా విభజించినట్లు అవుతోందని వెల్లడించారు. దీని వల్ల గ్రామానికి మంచిది కాదన్న ప్రజల మనోభావాలను



గౌరవిస్తూ పిల్లర్ మోడల్ లో ఫ్లై ఓవర్ నిర్మించే విధంగా సవరణ అంచనాలతో కొత్త ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపాలని కోరారు. బ్రిడ్జి కింద వాహనాల రాకపోకలకు వీలుగా అదనంగా మరో రెండు మార్గాలు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కాలవ తెలిపారు. దాంతో పాటు బ్రిడ్జి ఎత్తు, వెడల్పు పెంచుతామని చెప్పారన్నారు. ఆర్ ఓ ను కలసిన వారిలో ఎంపీ, ఎమ్మెల్యేల తోపాటు ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు, టిడిపి మండల కన్వీనర్ హనుమంతరెడ్డి ఉన్నారు.

## కేజీబీవీ పాఠశాల పరిశీలన

**నల్లచెరువు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల




ను వైద్య సిబ్బందితో కలిసి సిహెచ్‌ఓ రామ చంద్రారెడ్డి పరిశీలించారు. పాఠశాల పరిసరాలను, వంటగదిని పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. అనంతరం పాఠశాల విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్ర తతో అనారోగ్యాలు దరికి చేరవని వేసవి కాలం సమీపిస్తుండడంతో ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు అధికంగా తీసుకుంటూ మజ్జిగను తీసుకునేలా జాగ్రత్త వహించాలని, సమయపాలన పాటిస్తూ రాబోవు పబ్లిక్ పరీక్షల కోసం మానసిక ఒత్తిడికి గురవకుండా మానసిక ధైర్యంతో ముందుకు సాగాలని ఎటువంటి అనారోగ్యం సంభవించిన వెంటనే పాఠశాల సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలు మానసిక ఆరోగ్యానికి రక్షణ అని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ సూర్యనారాయణ రెడ్డి, కేజీబీవీ నర్సింగ్ అసిస్టెంట్ మేరీ, ఉపాధ్యాయ సిబ్బంది, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పిల్లలందరికీ ఆధార్ నమోదు తప్పనిసరి

**ఓబుళదేవరచెరువు, మేజర్‌న్యూస్:** పిల్లలు అందరికీ ఆధార్ నమోదు తప్పనిసరి చేయించాలని ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్ తెలి పారు. మండల కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం వివరాలపై ఆరాతీసారు. పిల్లల హాజరు రికార్డులు పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన పిల్లలందరికీ ఆధార్ కార్డులను చేయించాలని అంగన్వాడీ కార్యకర్తలు కళావతి, అఖీల, జయమ్మ, ఆశీర్వాదమ్మ సూచించారు. వారి వెంట మహిళా పోలీస్ కాంత పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి : కలెక్టర్

**పుట్టపర్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో నియోజకవర్గాల విజన్ ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఆర్డీవోలు బాధ్యతగా పనిచేయాలని, మీ డివిజనలలో మీకు సర్వ అధికారులు ఉన్నాయని, స్కానింగ్ సెంటర్‌లపై దాడులను నిర్వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేయాలన్నారు. డివిజనల్ స్థాయి కమిటీలో లీగల్ సెల్ సభ్యులను నియమించాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లింగ గుర్తింపు కేసులను పరిశీలించాలన్నారు. లైసెన్స్ కలిగిన ఫార్మసీ దుకాణాలు తనిఖీలు నిర్వహించాలని, నియోజకవర్గానికి సంబంధించిన విజన్ ప్రణాళికలను రాబోయే ఐదు సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎలా అభివృద్ధి చేయాలి, ఏ విధంగా ప్రణాళికలు అమలు చేయాలి, ప్రతికూల అంశాలు సానుకూల అంశాలపై సమగ్ర నివేదికలు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏఏ గ్రామాలలో టవర్లను ఏర్పాటు చేయడానికి అభ్యర్థన లేఖలు సిద్ధం చేయాలని



ఆదేశించారు. భూమి లభ్యత నివేదిక సమర్పించడానికి గ్రామాల వారీగా చెక్‌లిస్ట్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫ్రీహోల్డ్‌లో తనకల్లు తహశీల్దార్‌కు షోకేజ్ నోటీసు జారీ చేయాలని జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు.పాఠశాలల హేతుబద్ధీకరణ తుది ఆమోద సమాచారాన్ని వచ్చే సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.



## మేడ పైనుంచి పడి వృద్ధుడు మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని మారుతీ నగర్ నాలుగవ క్రాస్ లో మూడంతస్తుల మేడ పైనుంచి పడి కదిరి మండలం కొత్తపల్లికి చెందిన రాములప్ప (75) అనే వృద్ధుడు మృతి చెందాడు. తమ బంధువుల ఇంటికి వచ్చిన అతను మేడపై నిలుచొని ఉండగా ఒక్కసారిగా ప్రమాదవశాత్తు పైనుంచి కిందకు పడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలవ్వడంతో గమనించిన వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### నాలుగవ పట్టణ ఎస్ ఐ రాంప్రసాద్ విచారణ

నగరంలోని మారుతీ నగర్ లో ప్రమాదవశాత్తు పైనుంచి పడి మృతి చెందిన రాములప్ప మృతికి సంబంధించి నాల్గవ పట్టణ ఎస్ఐ రాంప్రసాద్ శుక్రవారం ఉదయం విచారణ చేపట్టారు. మృతికి సంబంధించి పూర్తి వివరాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మార్చురీలో ఉన్న మృతదేహాన్ని ఆయన పరిశీలించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## జనసేన నగర అధ్యక్షులు బాబురావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బళ్లారి అనిల్ కుమార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు కు జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం బాబురావు స్వగృహానికి వెళ్లి శాలువా కప్పి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ అనంతనగరంలో పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలకు దిశా నిర్దేశం చేస్తున్న బాబురావు అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని.. రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అనిల్ కుమార్ ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్యలో విద్యార్థులకు అవగాహన సదస్సు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ చైతన్య పాముదాయి బ్రాంచ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి, అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్ శేఖర్ మాట్లాడుతూ.. ఈనాటి పోటీ ప్రపంచంలో చదువు యొక్క ప్రాముఖ్యత క్రమశిక్షణతో కూడిన జీవితం గురించి తెలుపుతూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలంటే ఉన్నత విలువలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ రైటర్ జయకర్, పోలీసు బృందం తో పాటుగా శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్స్ సమీనా ఖాన్, విశ్వనాథ్, వైస్ ప్రిన్సిపల్ కరీముల్లా, డీన్లు చిన్నబాబు, గంగాధర్, ఈశ్వర్ రెడ్డి, ఏవో లు గోపాల్, రాఘవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గుండెపోటుతో కార్పెంటర్ మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగర శివారులోని కార్బన్ సిటీలో గుండెపోటుతో ఉత్తర ప్రదేశ్ లోని గోరఖ్పూర్ కు చెందిన భోళా సహని(42) అనే కార్పెంటర్ మృతి చెందాడు. అతనికి తీవ్రమైన గుండె నొప్పి రావడంతో గమనించిన తోటి కార్మికులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో అతని మృతి పై అనుమానాలు ఉండడంతో వైద్యురాలు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నిజాయితీకి నిలువెత్తు రూపం దామోదరం సంజీవయ్య

### – ఆ మహనీయుడు నేటి తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా ఉంటారు
### – అర్బన్ కార్యాలయంలో ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** విలువలతో కూడిన రాజకీయాలకు, నిజాయితీకి, నిరాడంబతరకు దామోదరం సంజీవయ్య నిలువెత్తు రూపం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆంధ్రరాష్ట్ర మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను అర్బన్ టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. సంజీవయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా సేవలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తూ ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని వివరించారు. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్ ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టింది దామోదరం సంజీవయ్యే అని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టడానికి, ప్రజల ఇబ్బందులు తొలగించడానికి ఏ.సి.బి వ్యవస్థను దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలో స్థాపించారన్నారు. ఆయన నేటి తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా ఉంటారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాంజనేయులు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టీడీపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, డాక్టర్ హరి, రామకృష్ణ, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలపై 17న ఆందోళనలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అంగన్వాడి కార్యకర్తల సమస్యలను తీర్చాలని ఈనెల 17న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాల ముందు నిరసన, ధర్నా కార్యక్రమాలు విజయవంతం చేయాలని, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచి గ్రాట్యుటి అమలుచెయ్యాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ఫిబ్రవరి 17న ప్రాజెక్టు ఆఫీసుల వద్ద చేపట్టి ధర్నాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయం లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని. గత ప్రభుత్వంలో అంగన్వాడీలకు వేతనాలు పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము. సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 జూలై లో వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు ఏడు నెలలు దాటుతున్న సమస్యలపై చర్చించే వారే లేరని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గ్రాట్యుటి అమలుకు కేంద్రంలో బిజేపి ప్రభుత్వం మీద ఎలాంటి ఒత్తిడి పెట్టడం లేదన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/- లు ఇచ్చి, గ్రాట్యుటీ అమలు చెయ్యాలన్నారు.రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చెయ్యాలన్నారు. సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేసి, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20 వేలు ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సమ్మె కాలంలో చనిపోయిన వారందరికీ న్యాయం చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఎ బిల్లులు వెంటనే చెల్లించి, అన్నియాపులను కలిపి ఒకేయాప్ గా మార్పుచేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని మెనూచార్జీలు పెంచి ఉచితంగా గ్యాస్ సరఫరా చెయ్యాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కనీసం 3నెలలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న ప్రాజెక్టు కార్యాలయాల వద్ద జరిగే నిరసనలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు సుజాత ప్రధాన కార్యదర్శి నాగమణి, సిఐటియు మండల కన్వీనర్లు బ్యాల్లా అంజి, పాల్గొన్నారు.

## ఘనంగా ఆలూరు సాంబ శివారెడ్డి పుట్టినరోజు వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంనకు చెందిన అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు మధ్య ఆయన ఘనంగా జరుపుకోవడం జరిగింది. అనంతపురం నగరంలోని ఆలూరు స్వగృహంలో ఆలూరు సాంబశివారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా అనంతపురంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఆలూరు సాంబశివరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## అదుపు తప్పి బావిలో పడ్డ కారు.. ఓ వ్యక్తి మృతి..మరొకరికి గాయాలు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ సమీపం లోని నడిమిదొడ్డి వద్ద కారు అదుపుతప్పి బావిలో పడటంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైనట్లు సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.సీఐ తెలిపిన వివరాల మేరకు తాడిపత్రి నుండి నార్పల వైపు వెళుతున్న కారు ఆవు అడ్డు రావడంతో ఆవును తప్పించబోయి నడిమిదొడ్డి గ్రామ సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న బావిలో పడిపోవడంతో కారులో ప్రయాణం చేస్తున్న అనంతపురం నగరంనకు చెందిన షబుద్దీన్ (40)మృతి చెందగా, ఇర్ఫాన్ తీవ్రంగా గాయపడ్డాడు.ప్రమాదం జరిగిన వెంటనే పోలీస్ శాఖ సిబ్బంది స్పందించి కారును బయటకు తీసి వ్యక్తి ప్రాణాలను రక్షించడం జరిగింది.మృతులు అనంతపురం గుల్జార్ పేటకు చెందిన వారిగా గుర్తించినట్లు తెలియజేశారు. కారులో ప్రయాణిస్తున్న వారు ఇద్దరు కూడా జియో కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలియజేశారు.సంఘటన స్థలానికి శింగనమల, నార్పల పోలీసులు,ఫైర్ స్టేషన్ సిబ్బంది,స్థానికుల సహాయంతో బావిలో పడ్డ కారును బయటికి తీశారు.సంఘటన స్థలాన్ని శింగనమల ఎస్సై విజయ్ కుమార్,నార్పల ఎస్సై సాగర్ పోలీస్ సిబ్బంది పరిశీలించారు.కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నూతన భవన నిర్మాణాలకు భారీ విరాళం

## – దాతలకు ఘన సత్కారం

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని తలవాలకట్ట సమీపాన నూతనంగా నిర్మిసు న్న సరస్వతీ విద్యా మందిరం నిట్టూరు నిలయం భవన నిర్మాణాలకు భారీ విరా శాలు అందజేసిన దాతలను శు క్రవారం ఆ పాఠశాల కమిటీ ఘనంగా సత్కరించిం ది. కాసంశెట్టి సాయిప్రకాష్ కాసంశెట్టి విశ్వనాథ్, కల్లమడి బాలా నాగరాజగుప్తా.దేవగుడి సోమశేఖరస్వామి ఒక్కొక్కరు రూ. 250లక్షలు విరాళం అందజేసినట్లు క మిటీ పేర్కొన్నారు. విరాళం అందించిన దాతలు కాసంశెట్టి విశ్వనాథ్, కాసంశెట్టి సాయిప్రకాష్లను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ క్రమశిక్షణతో విద్యనభ్యసించే పాఠశాలకు విరాళం అందించడం ఎంతో సంతోషాన్ని కల్గించిందని దాతలు పేర్కొన్నారు.



ఈ కా ర్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ఉపా ధ్యకుడు బొల్లు శ్రీనివాస రెడ్డి, కార్యదర్శి బసవరాజు, సహాయ కార్య దర్శి కాసంశెట్టి అమర్నాథ్, కోశాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి సీనియర్ నేత కోణంకి గంగారామ్ పుట్టినరోజు వేడుకలు

## – పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలపడానికి తరలివచ్చిన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : టిడిపి సీనియర్ నాయకుడు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్ పుట్టినరోజు వేడుకలు అర్బన్ టిడిపి కార్యాలయం నందు ఘనంగా జరిగాయి. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా గంగారామ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కోనంకి గంగారం ధన్యవాదాలు తెలియజేశారు.

# జనసేన నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ ఇంటిలో శుభకార్యం..

## ఘనంగా మనవడి నామకరణ కార్యక్రమం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జనసేన నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ ఇంటిలో శుభకార్యం ఘనంగా జరిగింది. తపోవనం లోని ఆయన స్వగృహంలో మనవడి నామకరణ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు బంధుమిత్ర, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మనవడికి హరిహర నందన్ రాయల్ గా పెద్దలు నామకరణం చేయడంతో అతిధులు ఆశీర్వచనాలు అందించారు.

# నేటి నుంచి మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

అగళి మేజర్ న్యూస్: స్థానిక మోడల్ స్కూల్ నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు నేడు శనివారం నుంచి 19వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎగ్జామ్ చీఫ్ సూపరిన్ టెండెంట్ జాఫర్ తెలిపారు. అగళి మోడల్ స్కూల్ నుంచి 29 మంది విద్యార్థులు మరియు కస్తూరిబా గాంధీ కళాశాల రొ ళ్ళ నుంచి 26 మంది విద్యార్థులు మొత్తం 55 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావలసి ఉందన్నారు. ప్రాక్టికల్ పరీక్షలను సిసి కెమెరాల ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతాయని పరీక్షల నిర్వహణకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు

# భోగేశ్వరస్వామి కల్యాణోత్సవంకు రండి

## ఎమ్మెల్యేకు ఆహ్వానం అందజేసిన శివదీక్షా భక్తులు



పామిడి. మేజర్ న్యూస్ పట్టణంలో వెలసిన భోగేశ్వరస్వామి ప్రసన్న పార్వతీదేవి అమ్మవార్ల కల్యాణోత్సవం ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు శివదీక్షా భక్తులు పేర్కొ న్నారు. ఈ కల్యాణోత్సవంకు హాజరవ్వాలని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మ నూరు జయరాం, టీడీపీ మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్లకు ఆహ్వాన పత్రి కను అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అప్పన్నగారి కుమార్. శ్రీరాములు, రామప్ప, శివదీక్షా భక్తులు నల్లబోతుల రమేష్, మారుతి, కుళ్లాయప్ప గజరాంపల్లి రమేష్ పులికొండ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాలు వెంటనే మంజూరు చేయాలి

తాడిపత్రి మేజర్ న్యూస్: ఇంటి పట్టాలు వెంటనే మంజూరు చేయాల అంటూ స్థానిక హరిజనవాడ అంబేద్కర్ నగర్ కాలనీవాసులు ఎం ఎస్ పి ఎస్ మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు అవుకు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో స్థానిక సిబి రోడ్డు నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీతో చేరుకుని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా హరిజనవాడ అంబేద్కర్ నగర్ కాలనీవాసులు స్థానికులమై ఉండి కూడా ఎంతోమంది అధికారులకు రాజకీయ నాయకులకు జెండాలు మోసి అధికారులకు అర్జీలు ఇచ్చి విన్నవించడం జరిగింది. కానీ ఏ రోజు కూడా మీకు న్యాయం చేస్తాము ఇంటి పట్టాలు ఇస్తాము అని చెప్పడమే కానీ ఇచ్చిన పాపాన పోలేదు అందుకని మా రాష్ట్ర అధ్యక్షులు అవుకు చిన్న ఈశ్వరయ్య ఎక్కడైతే ప్రభుత్వ భూములు మా హరిజనవాడ అంబేద్కర్ నగర్ కాలనీ వాసులకు అనుకూలమైన చోటు కేటాయించి ఇంటి పట్టాలను వెంటనే మంజూరు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున తాడి పత్రి తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం



ఎమ్మార్వో రజాక్ వలీ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ శ్రీనివాసులు మాదిగ. గౌరవ అధ్యక్షులు ఎం పుల్లయ్య. ప్రధాన కార్యదర్శి మూతి సుబ్బయ్య. సింగవరం కుల్లయప్ప, కొండ గోపాల్ పాల్గొన్నారు.

# లేపాక్షి బిజెపిమండల కన్వీనర్‌ను సన్మానించిన మంత్రి



లేపాక్షి ,మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ లేపాక్షి మండల కన్వీనర్ గా రెండోసారి నియమితులైన ఎం.నరసింహ మూర్తి ని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సన్మానించారు. అనంతరం మండల కన్వీనర్ తో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన మండల కన్వీనర్లు చైతన్యముతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం అన్ని మండలాల నూతన అధ్యక్షులను బిజెపి జిల్లా అధ్య క్షులు శేఖర్ స్వామి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి గ్రామ స్థాయిలో మండల స్థాయిలో బిజెపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ పార్టీని అన్ని విధాల ముందుకు తీసుకెళ్లాలని అధ్యక్షులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నూతనంగా ఏర్పడిన కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ మండల కార్యవర్గం ఎంపిక



పామిడి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చౌహాన్ ఆంజినాయక్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గం ఎంపిక చేసినట్లు ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా మల్లికార్జున ఆచారి, తపాలలక్ష్మి. ఎర్రస్వామి, యాతం వెంకట్రాంరెడ్డి, చీమల దొడ్డన్న, శ్రీనివాసరెడ్డి, ముండల ప్రధాన కార్యదర్శులుగా ఎం కుమారస్వామి, రామ్ నరేష్, మండల కార్యదర్శులుగా కుమారి. రాథోడ్, కడించి దేవరాజు, బీ లక్ష్మి, వరలక్ష్మి, నర్కా, సురేష్, శేఖర్ రెడ్డి, మండల కోశాదికారిగా పీ సురేంద్ర కుమార్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో బీజేపీ భలోపేతానికి కృషి చేస్తామని వారు వెల్లడించారు.